జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి ఆదివారం 24 మే 2026 సంపుటి : 16 సంచిక : 299 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## ప్రైవేట్ భాగస్వామ్యంతో పర్యాటక ప్రాజెక్టులను

# వేగవంతం చేస్తాం

**పర్యాటక రంగ అభివృద్ధికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తాంలి**

**ప్రతిపాదనలతో రండి.. ప్రాజెక్టులను కలిసి పూర్తి చేద్దాం**

**ఎటువంటి ఆటంకాలు లేకుండా అనుమతులు మంజూరు చేస్తాం**

**పర్యాటక రంగంలో కొత్త ఆవిష్కరణలకు, సృజనాత్మకతకు పెద్దపీట**

**పర్యాటక సదస్సులో మంత్రి జూపల్లి కృష్ణారావు**



**శేరిలింగంపల్లి,మే 23 (ప్రజాజ్యోతి):**

పర్యాటక రంగాన్ని రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రధాన ఇంజన్‌గా మారుస్తామని,తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పర్యాటక,సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు.గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ ప్రాంగణంలో శనివారం డెస్టినేషన్ తెలంగాణ రోడ్ అహెడ్ పేరిట నిర్వహించిన ప్రతిష్టాత్మక పర్యాటక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ '99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా పర్యాటక వారోత్సవాల ముగింపు సందర్భంగా ఈ సదస్సును నిర్వహించారు.రాష్ట్రంలోని పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారాన్ని అందిస్తుందని, ప్రైవేట్ భాగస్వామ్యంతో పర్యాటక ప్రాజెక్టులను వేగవంతం చేస్తామని అన్నారు. తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందుకోసం కొత్త పర్యాటక పాలసీని తీసుకువచ్చామని తెలిపారు.పర్యాటక రంగంపై పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు, యాజమాన్యాలు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు.ప్రతిపాదనలతో పాటు డీపీఆర్ లను సమర్పిస్తే, ఎలాంటి జాప్యం లేకుండా అనుమతులు ఇస్తామని హామీ ఇచ్చారు.ఈజ్ ఆఫ్ డూయింగ్'లో భాగంగా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం పూర్తి మద్దతునిస్తుందని, నూతన పర్యాటక విధానంలో భాగంగా అన్ని రకాల ప్రోత్సాహకాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. నిరర్ధకంగా ఉన్న ఆస్తులను పర్యాటక అవసరాల కోసం దీర్ఘకాలిక లీజు పద్ధతిలో కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దీని ద్వారా పర్యాటక ప్రాజెక్టుల నిర్వహణ సులభతరం అవుతుందని చెప్పారు. పర్యాటక ప్రాజెక్టుల నిర్వహణలో ఆసక్తి గలవారు కొత్త ఆవిష్కరణలు,సృజనాత్మక ప్రతిపాదనలతో రావాలని కోరారు.ఎంపిక చేసిన పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ ప్రకటనలు జారీ చేయనుందని,దీని ద్వారా ఎంపికైన సంస్థలకు డిజైన్లు, ప్రాజెక్ట్ అంచనాల వ్యయాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తుందని పేర్కొన్నారు.పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం,ప్రమోట్ చేయడం, అభివృద్ధి చేయడం మనందరి సమిష్టి బాధ్యత అని పేర్కొన్నారు.పర్యాటక రంగం వృద్ధి చెందితేనే అనుబంధ పరిశ్రమలు లాభపడతాయని, యువతకు భారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.దేశ,విదేశీ పర్యాటకలను ఆకర్షించేలా రాష్ట్రంలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.ఇప్పటికే భువనగిరి కోటలో రోప్‌వే వంటి పర్యాటక ఆకర్షణలపై దృష్టి సారించామని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో పర్యాటక,భాషా సాంస్కృతిక శాఖప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, టీజీటీడీసీ పటుల్ రమేష్ రెడ్డి,పర్యాటక శాఖ డైరెక్టర్ లక్ష్మణ్ రజింత్ నాయక్, నిథమ్ డైరెక్టర్ వెంకటరమణ,పురావస్తు శాఖ డైరెక్టర్ ప్రొ. అర్జున రావు, రామోజీ ఫిల్మ్ సిటీ వైస్ ప్రెసిడెంట్ ఏ. విశ్వంభర రావు,ఎక్స్‌పీరియం పార్క్ చైర్మన్ రామడుగు రామ్ దేవ్ రావు, ప్రగతి రిసార్ట్స్ చైర్మన్ జీబీకే రావు,వేద కుమార్,అలంకృత రిసార్ట్స్ ఎండీ ఆదిత్య దీన్ దయాల్,తదితరులు పాల్గొన్నారు.

# రూ. 16 లక్షల గంజాయి పట్టివేత

**ఒరిస్సా నుంచి హైదరాబాద్ కు గంజాయి దిగుమతి.**

**16.230 కేజీల గంజాయి స్వాధీనం.**

**కారు,6 సెల్ ఫోన్లు సీజ్.**

**ఆరుగురు వ్యక్తుల అరెస్ట్.**



**శేరిలింగంపల్లి, మే 23 (ప్రజాజ్యోతి):**

ఒరిస్సా నుంచి కారులో తీసుకు వచ్చిన 16.230 కేజీల గంజాయిని అమ్మకాల కు ప్రయత్నిస్తున్న తరుణంలో హైదరాబాద్ ఎన్ఫోర్స్మెంట్ సీఐలు మహేష్, కోటమ్మ, ఎస్సై రూప సిబ్బంది కలిసి చాపల్ రోడ్డులో పట్టుకున్నారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఒరిస్సాకు చెందిన గులాం రసూల్ అనే వ్యక్తి ఒడిస్సా నుంచి కారులో 16. 230 కేజీల గంజాయిని తీసుకువచ్చి చాపల్ రోడ్డులో టీ, కాఫీ, స్నాక్స్ అమ్మకాలు జరిపే వ్యక్తులకు అమ్మకాలు జరుపుతున్న క్రమంలో వచ్చిన పక్క సమాచారం మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీం పట్టుకున్నారు. 16.230 కేజీల గంజాయి తో పాటు రూ.14,500 నగదు, కారును స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని తీసుకువచ్చిన కారు ఆరుగురు నిందితుల వద్ద ఉన్న 6 సెల్ ఫోన్లను కూడా సీజ్ చేశారు.ఈ కేసులో మహమూద్ ఖాన్ (48), చాంద్ బాయి (45), బిస్మిల్లా ఖాన్(46), ఎస్ కే ముజాహిద్(32), తాజుద్దీన్ ఖాన్ (45), గులాం రసూల్ (32) అనే నిందితులను అరెస్టు చేశారు.ఆరుగురు నిందితుల్లో ఐదుగురు నాంపల్లికి చెందిన వ్యక్తులు కాగా ఒకరు ఒరిస్సా ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.పట్టుకున్న గంజాయి విలువ రూ. 16 లక్షల మేరకు ఉంటుందని అంచనా వేశారు.కారు,గంజాయిని నిందితులను, సెల్ఫోన్లను నారాయణగూడ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎన్ఫోర్స్మెంట్ సీఐ మహేష్ తెలిపారు.

## మోడీ నాయకత్వానికి ఆకర్షితులై బిజెపిలోకి భారీగా చేరికలు

**తెలంగాణ బిజెపి అధ్యక్షులులి ఎన్. రామచందర్ రావు**

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 23 (ప్రజాజ్యోతి)**



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశం కోసం ధర్మం కోసం చేస్తున్న పోరాటానికి ఆకర్షితులై బిజెపి పార్టీలోకి చేరడం శుభ పరిణామం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు అన్నారు. శనివారం భారతీయ జనతా పార్టీతుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడ 53,56 డివిజన్ జిహెచ్ఎంసి పరిధిలోని జెఎంఆర్ గార్డెన్ లో స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బసరాజు సురేష్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది బిజెపి పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ బిజెపి అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత బిజెపి వైపు చూస్తున్నారని, నల్లగొండ జిల్లాలోని మారుమూల గ్రామంలో జన్మించిన వ్యక్తి కష్టపడి పైకి వచ్చి భారతీయ జనతా పార్టీలో చేరాలనే నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వం భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు తమను విశేషంగా ఆకట్టుకున్నాయని వారు చెప్పరన్నారు. దేశానికి సేవ చేయాలనే పట్టుదల తెలంగాణ యువతలో ఉందనే వాస్తవం ఈరోజు స్పష్టమైందన్నారు. యువతకు మహిళలకు తాను పిలుపునిస్తున్నానని బిజెపి పార్టీలో చేరి తెలంగాణను భారతదేశాన్ని కాపాడుకుందాం అన్నారు. ఇరాన్ అమెరికా దేశాల యుద్ధం వలన మనకు ఎన్నో కష్టాలు ఎదురవుతున్నాయి అన్నారు. - మిగతా2లో

## జీవన్‌గూడలో తీవ్ర నీటి ఎద్దడి..

# ట్యాంకర్లతో ఎన్ని రోజులు?

**ఇంటి పన్నులు వసూలు చేసే అధికారులు ప్రజల సమస్యలు పట్టించుకోవట్లేదని ఆవేదన**

**శాశ్వత నీటి సదుపాయం కల్పించాలని గ్రామస్తుల డిమాండ్**






**మొయినాబాద్, మే 23 (ప్రజా జ్యోతి)**

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి ఆమ్లెట్ విలేజ్ జీవన్‌గూడ గ్రామంలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. గ్రామంలో బోర్లు చెడిపోవడంతో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ ఇది తాత్కాలిక పరిష్కారమేనని, ఇలా ఎన్ని రోజులు ట్యాంకర్లపైనే ఆధారపడాలని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గ్రామంలోని మహిళలు, వృద్ధులు గంటల తరబడి బిందెలతో నీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రెండు రోజులకోసారి మాత్రమే నీరు అందుతుండటంతో ప్రజల దైనందిన జీవితం అస్తవ్యస్తంగా మారింది. చిన్నపిల్లలు కూడా తాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇంటి పన్నులు చెల్లించకపోతే అధికారులు తిరిగి తిరిగి వచ్చి వసూలు చేస్తారని, కానీ ప్రజల సమస్యల విషయానికి వస్తే పట్టించుకోవడం లేదని గ్రామస్తులు మండిపడ్డారు. మున్సిపల్ అధికారులు గ్రామ సమస్యలను గాలికి వదిలేస్తున్నారని ఆరోపించారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కొత్త బోర్లు ఏర్పాటు చేసి శాశ్వత తాగునీటి సదుపాయం కల్పించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను త్వరగా పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## కేర్ హాస్పిటల్స్ లో అరుదైన 'ఎస్ఎంఏ సిండ్రోమ్'కు చికిత్స




**హైదరాబాద్, మే 23 (ప్రజా జ్యోతి) :** కేర్ హాస్పిటల్స్ లో అరుదైన 'ఎస్ఎంఏ సింద్రోమ్'కు విజయవంతమైన చికిత్స నిర్వహించినట్లు కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ఎడ్లా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ హయత్‌నగర్‌కు చెందిన 14 ఏళ్ల బాలుడు శివ దుర్గా రెడ్డికి ఐదు నెలలుగా తీవ్రమైన వాంతులు, జీర్ణ సమస్యలతో బాధ పడుతున్నాడని తెలిపారు. అనేక ఆస్పత్రుల్లో పరీక్షలు చేసినా కారణం గుర్తించలేక పోయారని, చివరకు కేర్ హాస్పిటల్స్ లో డాక్టర్ భూపతి రాజేంద్ర ప్రసాద్ పరిశీలనలో అతనికి అరుదైన 'సుపీరియర్ మెసెంటరిక్ ఆర్టరీ(ఎస్ఎంఏ) సింద్రోమ్' ఉన్నట్లు తేలిందన్నారు. సీఈసీటీ స్కాన్‌ను మళ్లీ విశ్లేషించి వ్యాధిని నిర్ధారించిన వైద్యులు, 'లాపరోస్కోపిక్ డ్యూడెనోజెజునోస్టమీ' శస్త్రచికిత్స నిర్వహించారని తెలిపారు. ఆపరేషన్ విజయవంతమై బాలుడు మూడు రోజుల్లో డిశ్చార్జ్ అయినట్లు చెప్పారు. ప్రస్తుతం బాలుడు పూర్తిగా కోలుకుని సాధారణ జీవితం గడుపుతున్నాడని తెలిపారు.

## సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

. సెంట్రింగ్ కార్మికుల ధర్నాకు ముద్దం నర్సింహా యాదవ్ సంఘీభావం



**బోయిన్ పల్లి, మే 23.(ప్రజా జ్యోతి):** ఇందిరాపార్క్ వద్ద గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ధర్నాలో ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ పాల్గొని సెంట్రింగ్ కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిత్యం పెరుగుతున్న నిర్మాణ సామగ్రి ధరల కారణంగా సెంట్రింగ్ కార్మికులు, కాంట్రాక్టర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెంట్రింగ్ కార్మికులకు ప్రభుత్వం నెలకు రూ.3,000 పెన్షన్ అందించాలని, అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే సెంట్రింగ్ పనులకు కనీస రేట్లు నిర్ణయించి కార్మికుల జీవనోపాధికి భరోసా కల్పించాలని కోరారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ధర్నాలో పాల్గొన్న కార్మికులు తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు.

## ప్రజా సేవలో నిరంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్

. నిరుపేద రోగులకు నిమ్స్ ఎల్ ఓ సిల పంపిణీ



**బోయిన్ పల్లి, మే 23.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి, వారి నుంచి వినతులు స్వీకరించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం నిమ్స్ హాస్పటల్‌లో చికిత్స కోసం ప్రభుత్వం నుంచి మంజూరైన ఎల్ ఓ సి లను పలువురు నిరుపేద రోగులకు ఎమ్మెల్యే శ్రీగణేష్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆరోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుంది అని తెలిపారు. వైద్య సహాయం అవసరమైన ప్రతి ఒక్కరూ నేరుగా తన కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, ఆరోగ్య ఖర్చుల భారం పేదలపై పడకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎల్ ఓ సిలు అందుకున్న లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.



## నూతన్ కాలనీలో డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి జేఎంఆర్ చొరవ

. మ్యాన్‌హోల్ కవర్లపై వేసిన బీటీ రోడ్డును తొలగించి మరమ్మతులు

**బోయిన్ పల్లి, మే 23.(ప్రజా జ్యోతి):** పెద్దతోకట్ట నూతన్ కాలనీలో మ్యాన్‌హోల్ కవర్లపై బీటీ రోడ్డు వేయడం వల్ల డ్రైనేజ్ మ్యాన్‌హోల్స్ శుభ్రపరిచే పనుల్లో పారిశుద్ధ్య కార్మికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను గుర్తించిన కంటోన్మెంట్ బోర్డ్ మాజీ అధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి స్థానిక ప్రజలతో కలిసి వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టారు. నూతన్ కాలనీ నివాసితులు, గణేష్ దఫేదార్ , పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి జేఎంఆర్ ప్రాంతంలో కొనసాగుతున్న డ్రైనేజ్ మరమ్మతు పనులను పరిశీలించారు. డ్రైనేజ్ మ్యాన్‌హోల్స్ మూసుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న జేఎంఆర్ అన్న, స్వంత ఖర్చులతో కంప్రెసర్ వాహనాన్ని ఏర్పాటు చేసి మ్యాన్‌హోల్ కవర్లపై వేసిన బీటీ రోడ్డును తొలగించి శుభ్రపరిచే పనులు చేపట్టించారు. దీంతో డ్రైనేజ్ సమస్యకు త్వరితగతిన పరిష్కారం లభించడంతో నూతన్ కాలనీ ప్రజలు జేఎంఆర్ అన్న చొరవను అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండటం ఆనందంగా ఉందని స్థానికులు పేర్కొన్నారు.

## అత్యవసర సమాచారం: ఏలుగు గుట్ట రిజర్వాయర్ వద్ద సాంకేతిక సమస్య

సరఫరాకు అంతరాయం

**ఉప్పల్, మే 23, ప్రజా జ్యోతి :** ఏలుగుట్టలోని 5ML రిజర్వాయర్‌కు సంబంధించిన 600ఎంఎ డయా ఇన్‌లెట్ వాల్వ్ గేర్‌బాక్స్‌లోని బేరింగ్ పూర్తిగా ముక్కలైపోయింది. దీనివల్ల వాల్వ్ ఓపెన్ కావడం లేదు. ప్రస్తుతం గేర్‌బాక్స్‌ను తొలగించడం జరిగింది, కొత్త బేరింగ్ తీసుకువచ్చిన తర్వాత దీనిని ఫిక్స్ చేయడం జరుగుతుంది. ఈ సమస్య కారణంగా ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఈ క్రింది ప్రాంతాలలో శనివారం సాయంత్రం సోమవారం ఉదయం నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుంది: రామంతాపూర్ వార్డ్ వెంకట్‌రెడ్డి నగర్ వార్డ్ ముఖ్య వివరాలు:

ప్రభావితమయ్యే మొత్తం కనెక్షన్లు 6000 ట్యాంకర్ సరఫరాపై ప్రభావం 5ML GLSR (రిజర్వాయర్) లో నీటి మట్టం సున్నా కి పడిపోవడం వల్ల, ఉప్పల్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ ( ద్వారా జరిగే సరఫరాకు కూడా అంతరాయం కలుగుతుంది. తదుపరి అప్‌డేట్స్‌ను త్వరలోనే తెలియజేస్తాము అని మేనేజర్ (జు) హబ్సిగూడ/రామంతాపూర్ వార్డ్,ఉప్పల్ సర్కిల్ తెలియ జేశారు

# లాల్‌బజార్ ట్రాఫిక్ సమస్యకు సామరస్య పరిష్కారం







. ఎమ్మెల్యే శ్రీగణేష్ చొరవతో వ్యాపారుల్లో హర్షం

**బోయిన్‌పల్లి, మే 23 (ప్రజాజ్యోతి):** తిరుమలగిరి లాల్‌బజార్ మార్కెట్‌లో నెలకొన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చొరవ తీసుకుని సామరస్యపూర్వక పరిష్కారానికి మార్గం సుగమం చేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు మురళీ ముదిరాజ్ ఆధ్వర్యంలో వ్యాపారులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ట్రాఫిక్ ఉన్నతాధికారులతో కలిసి శనివారం మార్కెట్ ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, వ్యాపారులతో సమావేశమైన ఎమ్మెల్యే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదే సమయంలో తరతరాలుగా కొనసాగుతున్న వ్యాపారుల జీవనాధారానికి ఎలాంటి భంగం కలగకుండా సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. పెరిగిన ట్రాఫిక్ రద్దీ నేపథ్యంలో వ్యాపారులు కూడా అధికారులకు సహకరిస్తూ వ్యాపారాలు కొనసాగించాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే చొరవతో సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శంకర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు మురళీ ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగినేని సరిత, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ... ప్రజల క్షేమం, వ్యాపారుల అభివృద్ధి రెండూ సమానమే. సామరస్యంతోనే ప్రతి సమస్యకు పరిష్కారం సాధ్యమవుతుంది అని పేర్కొన్నారు.

# శేషసాయి నగర్ అభివృద్ధి పనులు





**ఉప్పల్, మే 23, ప్రజా జ్యోతి:** ఉప్పల్ శేషసాయి నగర్‌లో రూ.64 లక్షలతో అభివృద్ధి పనులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన రజిత పరమేశ్వర్ రెడ్డి, త్వరలో సీసీ రోడ్ల పనులు కూడా ప్రారంభం ఉప్పల్ డివిజన్‌లో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే శనివారం శేషసాయి నగర్ కాలనీలో విస్తృతంగా పర్యటించిన రజిత రూ.64 లక్షల వ్యయంతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు, రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... "శేషసాయి నగర్, మల్లికార్జున్ నగర్ కాలనీల్లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపైకి వచ్చే పరిస్థితి ఇక ఉండదు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి కాగానే తొందరలోనే రూ.64 లక్షలతో సీసీ రోడ్ల పనులు కూడా పూర్తి చేస్తాం. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని అధికారులకు స్పష్టం చేశాం. ఉప్పల్‌లో ప్రతి కాలనీ అభివృద్ధే మా ధ్యేయం" అని అన్నారు. కాలనీ వాసులు డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న రజిత కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేషసాయి నగర్ కాలనీ అధ్యక్షులు అచ్చన శ్రీనివాస్,నర్సయ్య , రాకేష్ నాయక్, మోహన్ రెడ్డి , వెంకటేశ్వరరావు , నరసింహారెడ్డి శ్రీనివాస్ రెడ్డి , పవన్ కుమార్, సల్ల ప్రభాకర్ రెడ్డి, పూజారి హనుమంతు, వేణుగోపాల్ రెడ్డి, విప్లవ రెడ్డి, హనుమంతు, చారి, నవీన్, వంక మాధవ, శ్రావణి, వంశీ, మౌనిక, అనుష, భాస్కర్, తుమ్మల దేవేందర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# విలువైన ప్రభుత్వ భూములు,చెరువులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలి

----రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను కాపాడి, చెరువులు, కుంటలను సుందరీకరించాలని కోరుతూ హైడ్రా కమీషనర్ కు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వినతి

**రాజేంద్రనగర్, మే 23 (ప్రజా జ్యోతి)** విలువైన ప్రభుత్వ భూములు,చెరువులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడి, చెరువులు, కుంటలను సుందరీకరించాలని కోరుతూ శనివారం హైదరాబాద్ లోని బుద్ధభవన్ లో హైడ్రా కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ ఏవి రంగనాథ్ ను కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలోని చెరువులు కుంటలు ఆక్రమణ గురికాకుండా సరిహద్దులను కల్పించాలన్నారు. మార్కండేయ నగర్ లో గల నర్సా బాయ్ గుంటను పర్యాటక ప్రాంతంగా సుందరీకరించాలన్నారు. గగన్ పహాడ్ లోని అప్పచెరువు ను రక్షించి, ఆక్రమణలు తొలగించాలన్నారు. రాజేంద్రనగర్ లోని పత్తికొండ చెరువు ను ప్రాంతాన్ని సుందరికరించి ప్రజలకు అల్లాహ్ దగ్గరగా మార్చాలన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమణలు చేయకుండా కాపాడి భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడేలా చూడాలని హైడ్రా కమిషనర్ ను కోరారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వినతిపై హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ సానుకూలంగా స్పందించారని నియోజకవర్గంలోని ప్రభుత్వ భూముల రక్షణకు, చెరువులు, కుంటలలో సుందరీకరణకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్య లు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.



# "సీనియర్ నాయకుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ"

– ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్



**ఉప్పల్, మే 23, ప్రజాజ్యోతి :** కొద్ది రోజుల క్రితం ఆకస్మికంగా మరణం చెందిన నాచారం డివిజన్ సీనియర్ నాయకులు జాకీర్ హుస్సేన్ కుటుంబ సభ్యులను శనివారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాకీర్ హుస్సేన్ పార్టీ అభివృద్ధికి,ప్రజా సేవకు విశేష కృషి చేశారని, వారి సేవలను పార్టీ ఎప్పటికీ మరువలేదని అన్నారు. వారి కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే జాకీర్ హుస్సేన్ ఆకస్మిక మరణం బాధాకరమని పేర్కొంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం, మనోబలం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జాకీర్ హుస్సేన్ కుమారుడు సల్మాన్ కుటుంబ సభ్యులు, కాజా మొయినుద్దీన్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ మే 23(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేశారు.

## నూతన్ కాలనీలో డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి జేఎంఆర్ చొరవ

. మ్యాన్‌హోల్ కవర్లపై వేసిన బీటీ రోడ్డును తొలగించి మరమ్మతులు




**బోయిన్ పల్లి, మే 23.(ప్రజా జ్యోతి):** పెద్దతోకట్ట నూతన్ కాలనీలో మ్యాన్‌హోల్ కవర్లపై బీటీ రోడ్డు వేయడం వల్ల డ్రైనేజ్ మ్యాన్‌హోల్స్ శుభ్రపరిచే పనుల్లో పారిశుద్ధ్య కార్మికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను గుర్తించిన కంటోన్మెంట్ బోర్డ్ మాజీ అధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి స్థానిక ప్రజలతో కలిసి వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టారు. నూతన్ కాలనీ నివాసితులు, గణేష్ దఫేదార్ , పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి జేఎంఆర్ ప్రాంతంలో కొనసాగుతున్న డ్రైనేజ్ మరమ్మతు పనులను పరిశీలించారు .డ్రైనేజ్ మ్యాన్‌హోల్స్ మూసుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న జేఎంఆర్ అన్న, స్వంత ఖర్చులతో కంప్రెసర్ వాహనాన్ని ఏర్పాటు చేసి మ్యాన్‌హోల్ కవర్లపై వేసిన బీటీ రోడ్డును తొలగించి శుభ్రపరిచే పనులు చేపట్టించారు. దీంతో డ్రైనేజ్ సమస్యకు త్వరితగతిన పరిష్కారం లభించడంతో నూతన్ కాలనీ ప్రజలు జేఎంఆర్ అన్న చొరవను అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండటం ఆనందంగా ఉందని స్థానికులు పేర్కొన్నారు.

# సిద్దాపూర్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చెయ్యొద్దు.

- లేనిపక్షంలో ప్రజా ఉద్యమాన్ని లేవనెత్తుతాం.
- ఇములనర్వ సర్పంచ్ లలిత గోపాల్ నాయక్

**కొత్తూర్ మే 23 (ప్రజా జ్యోతి):** సిద్ధాపూర్ రెవెన్యూ పరిధిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని లేనిపక్షంలో ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేసి రాష్ట్రస్థాయికి తీసుకెళ్తామని ఇములనర్వ సర్పంచ్ లలిత గోపాల్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ఇందుకోసం సిద్ధాపూర్ రెవెన్యూ పరిధిలో 330 ఎకరాల అసైన్ భూమి సేకరించి టీజీఐఐసీకి అప్పజెప్పిందని తెలిపారు. పరిశ్రమలు వస్తే తమ పిల్లల భవిష్యత్తు బాగుంటుందని భావించిన స్థానిక రైతులు యువతకు ఇప్పుడు అక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటు స్థలం కేటాయించడం సరికాదన్నారు. డంపింగ్ యార్డ్ కేటాయిస్తున్నారన్న వార్తతో స్థానికులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో భూగర్భ జలాలు విషపూరితమవటం అవడంతో పాటు చర్మవ్యాధులు ఏర్పడతాయని ఇక్కడ స్థానికులు వాపోతున్నారు. దీనివల్ల వ్యవసాయ ఆధారిత పొలాలు నాశనమై పశువులు ఆరోగ్యం దెబ్బతిని మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ప్రాంత పరిసర గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఉపాధి నిచ్చే పరిశ్రమలు కావాలని కాలుష్యం పంచే డంపింగ్ యార్డ్ మాకొద్దని ప్రభుత్వం వెంటనే ఈ ప్రతిపాదనను వెనక్కు తీసుకోవాలని ఇములనర్వ సర్పంచ్ లలిత గోపాల్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



# కల్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కులతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలి

- లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించాలి
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- కల్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.ఎమ్మార్వో

**ఉప్పల్,మే 23,ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి,షాది ముభారక్ లబ్ధిదారులకు చెక్కులతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ మేరకు లబ్ధిదారులకు ప్రయోజనాలు కల్పించాలని సూచించారు. మల్లాపూర్ వి.ఎన్.ఆర్ గార్డెన్లో ఉప్పల్ మండలానికి చెందిన 233 కల్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చెక్కుల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయలతో తులం బంగారం ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మార్వో పూల్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్నదని చెప్పారు.అర్హులైన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ ప్రయోజనాలను అందించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప్పల్ ఆర్ఐ ఎం.అశ్విని గౌడ్, జూనియర్ అసిస్టెంట్ లు ఎం,అనంత రాములు ,పి.వెంకన్న, ఎం,అలివేలు, ఆపరేటర్ సునీత, అటెండర్స్ సత్యనారాయణ,



విఆర్ఎ స్వామి, రెవెన్యూ సిబ్బంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ గుత్తేదారుల అసోసియేషన్ డిమాండ్లకు మద్దతు ప్రకటించిన జనసేన నాయకులు ప్రేమ కుమార్

**కూకట్ పల్లి, మే 23 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్లోని ఇందిరా పార్క్ ధర్నాచౌక్ వద్ద గత రెండు రోజులుగా నిరాహార దీక్ష నిర్వహిస్తున్న గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కార్మికులు, గుత్తేదారుల అసోసియేషన్ సభ్యులు మద్దతు కోరిన వెంటనే ధర్నా ప్రదేశానికి చేరుకున్న కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ కార్మికులను పరామర్శించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, వారి న్యాయపరమైన డిమాండ్లకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ సెంట్రింగ్ కార్మికులు ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న రూ.31 రూపాయల రేటును రూ.51 రూపాయలకు పెంచాలని, కార్మికుల కుటుంబాల భద్రత దృష్ట్యా 10 లక్షల నుండి రూ.20 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం పెంచాలని, అలాగే కార్మిక సంక్షేమానికి అవసరమైన ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని ,తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ శ్రమజీవుల కష్టాలను ప్రభుత్వం గుర్తించి, వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర ఎంతో గొప్పదని, అలాంటి కార్మికుల సంక్షేమం కోసం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, తెలంగాణ రాష్ట్ర నాయకులు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాకుమాను లక్ష్మణ్ రావు, కొల్లా శంకర్,



బోగాదివెంకటేశ్వరావు, వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్, మాధవ్ రావు, బడే విశ్వేశ్వర్ రావు, చిట్టిబాబు, జనసైనికులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇంద్ర పార్క్ ర్యాలీగా సెంట్రింగ్ నాయకులు.. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి

జగద్గిరిగుట్ట సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడు కుమార్ యాదవ్

**కూకట్ పల్లి, మే 23 (ప్రజా జ్యోతి) :** తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలంటే గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ అసోసియేషన్ ఇంద్ర పార్క్ లో తలపెట్టిన దీక్షకు సంఘీభావంగా జగద్గిరిగుట్ట సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సెంట్రింగ్ కార్మికులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. జగద్గిరిగుట్ట లేబర్ అడ్డా నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి ఇంద్ర పార్క్ కు వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేము ఎంతో కష్టించి పనిచేస్తామని మా కష్టానికి తగ్గ ఫలితం దక్కడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మేము పనిలో ఉన్నప్పుడు ఏమైనా జరగరాని సంఘటన జరిగితే తమ కుటుంబానికి సరైన న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ కార్డు, లేబర్ కి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ప్రమాదం జరిగితే 25 లక్షల ఎక్స్గ్రేషియా, 50 ఏళ్లు దాటిన వారికి 3000 పింఛన్, స్కేర్ ఫీట్ కు రూ.50 చొప్పున పెంచాలని తమ వాదనలు తెలిపారు. దీనికి అనుగుణంగా ప్రభుత్వం మాకు ప్రత్యేకమైన రాయితీ కార్డులు ఇవ్వాలని, మా న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చే వరకు నిరసన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సెంట్రింగ్ యూనియన్ క్యాషియర్ కేశవులు, సాయి సాగర్ ప్రధాన కార్యదర్శి, జె కృష్ణ , ప్రభాకర్, సీను, స్వామి, మాణయ్య, మోహన్ రావు, నరసింహ, బాలస్వామి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతదేహం లభ్యం.!

- త్వరలో పూర్తి వివరాలు వెల్లడి: సిఐ మహేందర్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం మే 23 ప్రజాజ్యోతి:** అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన శనివారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇబ్రహీంపట్నం మండలం మంగళ్ పల్లి రెవెన్యూ పరిధి, కోహెడ రోడ్డులోని దర్గా వద్ద వ్యక్తి శవం ఉందని, డయాల్ 100కు కాల్ రావడంతో ఇబ్రహీంపట్నం పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు హైదరాబాద్ జీడిమెట్లకు చెందిన మహమ్మద్ అలీ (40)గా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్టు పోలీసులు వెల్లడించారు.



## కూకట్‌పల్లి సర్కిల్ డీసీ ఆంజనేయులకు ఘన సత్కారం

హెచ్ఏఎల్ యూనియన్ నాయకుల శుభాకాంక్షలు

సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామని డీసీ హామీ

**బాలానగర్, మే 23 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులును హెచ్ఏఎల్ యూనియన్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. కూకట్‌పల్లి సర్కిల్ డీసీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కర్క నాగరాజు ఆధ్వర్యంలో నాయకులు శాలువాతో సన్మానించి పూల బొకే అందజేశారు. అలాగే గౌతమ బుద్ధుడి చిత్రపటాన్ని బహూకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీసీ ఆంజనేయులు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూస్థాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కుతాడి కృష్ణ, జాయింట్ సెక్రటరీ పోలేపల్లి శ్రీకాంత్, ఐసీడీ కంటైనర్స్ యూనియన్ నాయకులు జగన్, పాషా తదితరులు పాల్గొన్నారు. నూతన డీసీకి అభినందనలు వెల్లువెత్తుతున్న వేళ... ప్రజా సమస్యల పరిష్కారంపై ఇచ్చిన హామీపై స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## భారతీయ జనతా పార్టీ దుండిగల్ సర్కిల్ 295 బౌరంపేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి

**కుత్బుల్లాపూర్ మే 23(ప్రజా జ్యోతి ):** దుండిల్ సర్కిల్ బౌరంపేట మల్లన్న గుడి దగ్గర ప్రధాన రహదారిపై గత రెండు మూడు నెలలుగా ఏరులైన్ పారుతున్న డ్రైనేజీ దుర్గంధంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు ఇదే స్థలంలో రేపు ఆదివారం సంత కూరగాయల మార్కెట్ దేవాలయంలోకి వెళ్తున్న డ్రైనేజీ లేరు పట్టింపు లేని అధికారులు చిన్నచిన్న రూములు షెడ్లు ఎక్కడో సందు గొందుల్లో నిర్మించే నిర్మాణాల పెడుతున్న దృష్టి ప్రధాన రహదారిపై ఇంత దారుణమైన స్థితిలో డ్రైనేజీ ఉంటే అధికారులకు కనిపించడం లేదా ఈరోజే తక్షణమే సమస్యకు స్వస్తి పలకాలని లేకపోతే రేపు ఆదివారము ఇక్కడ కూరగాయల మార్కెట్ నిర్వహించడం జరిగింది ప్రజలు ఆగ్రహానికి గురి కావద్దని అధికారులకు విన్నవిస్తున్నాను



## ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలి

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వినతి పత్రం అందజేత

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 23 (ప్రజాజ్యోతి)** బండరావిరాల గ్రామ సర్వే నెంబర్ 268 లో ఏర్పాటు చేయబోయే ఎకో టౌన్ (డంపింగ్ యార్డ్) కు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో భాగంగా శనివారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలవడం జరిగింది. డంపింగ్ యార్డ్ చుట్టూ ఉన్న గ్రామాల పంచాయితీలు ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మాన పత్రాలను,అలాగే ఎకో టౌన్ డంపింగ్ యార్డు ప్రాజెక్ట్ నిర్ణయాన్ని తక్షణమే ఆపాలని వినతి పత్రాన్ని ఎమ్మెల్యే కి అందజేయడం జరిగింది.ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న సుమారు పది పదిహేను గ్రామాల ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగించే ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటును ఆపడానికి ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది.మీరు గ్రామ స్థాయి లో ఈ ప్రాజెక్ట్ వలన జరిగే నష్టాల గురించి వివరిస్తూ ప్రజలందరినీ చైతన్యం చేయాలని ఎమ్మెల్యే నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బండరావిరాల గ్రామ సర్పంచ్ శ్రీ కందికంటి విజయ్ కుమార్,దేశముఖ్ గ్రామ సర్పంచ్ దుర్గం జంగయ్య యాదవ్,ఉప సర్పంచ్ శ్రీ నూకల అశోక్ యాదవ్,బండరావి రాల ఉప సర్పంచ్ శ్రీ దూస శంకర్ ముదిరాజ్,చిన్నరావిరాల మాజీ సర్పంచ్ సురకంటి వనజ శ్రీనివాస్ రెడ్డి, చిన్నరావిరాల బీజేపీ నాయకులు శ్రీ గోమారపు కొండల్ రెడ్డి,కావాడిపల్లి బీజేపీ నాయకులు శ్రీ బోడిగె కొండల్ గౌడ్, కవాడిపల్లి వార్డ్ సభ్యులు సురేష్,బండరావిరాల వార్డ్ సభ్యులు నేమురాగోముల మహేష్, కన్నె భరత్ యాదవ్,గుండ్ల భవాని శివ ముదిరాజ్, గ్రామ పెద్దలు కందికంటి బిక్షపతి,కవాడి దయాకర్ రెడ్డి,మెలుగు జంగయ్య, మశీకిరి యాదగిరి,గ్రామ యువజన నాయకులు గుండ్ల సతీష్ యాదవ్, బుద్ధుల రాజు,ఒంగూరి రమేష్,లింగాల భాస్కర్ గౌడ్ ,కందికంటి మధు, ఏర్పుల నరేష్,ఏముల శివ శంకర్,కొత్త శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## సెంట్రింగ్ కాంట్రాక్టర్ సమస్యపై సమ్మెకు మద్దతు

- తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఫౌండర్ చైర్మన్ నల్ల రాధాకృష్ణ

**ఉప్పల్, మే 23, ప్రజా జ్యోతి :** సెంట్రింగ్ కాంట్రాక్టర్ల సమస్యలపై గత పది రోజులుగాజరుగుతున్న సమ్మెకు మద్దతుగా శనివారం చిలకానగర్ డివిజన్ లో జరిగిన ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ ఫౌండర్ చైర్మన్ నల్లా రాధాకృష్ణ హాజరై వాళ్ళ పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటించారు. త్వరలో ఉప్పల్ నియోజకవర్గం లోని సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ సెంట్రింగ్ వర్కర్స్ యొక్క సమస్యలపై 1000 మందితో భారీ బహిరంగ సభను నిర్వహించ నున్నట్లు తెలియ జేశారు. వీరి సమస్యల పరిష్కారం కొరకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్మరెడ్డి ని, కాంగ్రెస్ ఇంచార్జ్ యం. పరమేశ్వర్ రెడ్డి ని, బీజేపీ నాయకులను కలవనున్నట్లు తెలియ జేశారు. ఈ కార్యక్రమానికి సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ చిలుకానగర్ అధ్యక్షులు పైడిపాల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా అతిధులుగా, బి ఎస్ ఏ స్టేట్ కోఆర్డినేటర్ విష్ణన్న, దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ మల్కారీ అశోక్ బాబు, క్రిస్టియన్ జేఏసీ కన్వీనర్ పాస్టర్ బి.ఆరోగ్యం, పాస్టర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు







## పేదల ఆకలి తీర్చేందుకే అన్నదానం చేస్తున్నాం

- హోప్ ఫౌండేషన్ అధ్యక్షులు కొండ విజయ్ కుమార్

**శేరిలింగంపల్లి, మే 23 (ప్రజాజ్యోతి):** చందానగర్ ఆకలితో అలమటిస్తున్న బడుగు బలహీన వర్గాలకు పాదచారులకు, చందానగర్ గంగారం లోని వివిధ షోరూం పని చేస్తున్న ప్రజలకు ప్రతి శనివారం సుమారు 3000 మంది కి అన్నదానం నిర్వహించడం హర్షణీయమని స్థానిక ప్రజలు అన్నారు. హోప్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ లేకున్నా నియమ నిబంధనలు పాటిస్తూ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం పట్ల నిర్వాహకులను స్థానిక ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో అన్నె సందీప్,గాలి కృష్ణ,రవి కుమార్, భాస్కర్, మధు సుధన్ రెడ్డి, మల్లేష్, విష్ణు మూర్తి, రవి, పీటర్, మారం ప్రసాద్, శంకర్, షర్ఫుద్దీన్, కిరణ్, విజయ్, సంతోష్, ప్రకాష్, దత్తు,సురేష్, నక్క శ్రీను, హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు

అలరించిన కూచిపూడి నృత్యం



**ఉప్పల్, మే 23, ప్రజా జ్యోతి :** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం రాణి ప్రియా శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శనలో గరుడ గమన, రామాయణ శబ్దం, అయిగిరినందిని, బ్రహ్మమొక్కటే, ఓం శర్వాని, శివ తరంగం, గణేశా పంచరత్న, భావములోన, ఒకపరికొకపరి, చంద్రచూడా అంశాలను అద్వికా, యశ్విక, శాన్వి, ఆరుషి, పర్ణిక, ఆర్య, సింధూజ, వార్షిత, మంజి, మేఘన, నేహా, తాన్విక, సిరి సుధీక్ష మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



## వర్గపోరు భరించలేకే రాజీనామా

- సీపీఎం కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష పదవికి అన్నెపు ప్రభు ముదిరాజ్ గుడ్‌బై
- వ్యక్తిగత కారణాలే అంటున్నా.. పార్టీలో అంతర్గత విభేదాలపై చర్చ
- కార్మిక వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారిన రాజీనామా



**రాజేంద్రనగర్, మే 23 (ప్రజా జ్యోతి):** సీపీఎం పార్టీలో అంతర్గత వర్గపోరు నేపథ్యంలో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్యపు ప్రభు ముదిరాజ్ తన పదవికి రాజీనామా చేశారన్న చర్చ స్థానిక కార్మిక, రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. అయితే ఆయన మాత్రం వ్యక్తిగత, అనివార్య కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు.గత ఐదు సంవత్సరాలుగా పార్టీ కోసం, కార్మికుల హక్కుల కోసం ఇప్పటివరకు తనకు సహకరించిన నాయకులు, కార్యకర్తలు, కార్మికులకు అన్యపు ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. పదవికి రాజీనామా చేసినప్పటికీ కార్మికుల సంక్షేమం కోసం తన వంతు కృషి కొనసాగుతుందని స్పష్టం చేశారు.అయితే అకస్మాత్తుగా వచ్చిన ఈ రాజీనామా వెనుక అసలు కారణం ఏంటన్న దానిపై చర్చలు ఊపందుకున్నాయి. పార్టీలోని అంతర్గత విభేదాలే ఈ నిర్ణయానికి కారణమా? లేక నిజంగానే వ్యక్తిగత కారణాల వల్లనా? అన్న ప్రశ్నలు కార్మిక వర్గాల్లో వినిపిస్తున్నాయి.మొత్తానికి అన్యపు ప్రభు ముదిరాజ్ రాజీనామా సీపీఎం వర్గాల్లో కొత్త చర్చకు తెరలేపింది. భవిష్యత్తులో ఆయన రాజకీయంగా, కార్మిక ఉద్యమాల పరంగా ఎలాంటి అడుగులు వేస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

## కూకట్‌పల్లి ప్రజల సమస్యల పరిష్కారానికి మంత్రి కి బండి రమేష్ వినతి



**కూకట్ పల్లి, మే 23 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న భూ, రిజిస్ట్రేషన్, నిర్మాణ అనుమతుల సమస్యల పరిష్కారం కోసం టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ శనివారం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పూల మొక్క అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని వసంత్‌నగర్ పరిధిలోని సర్వే నెంబర్లు 145, 163కు సంబంధించిన ఐడిపిఎల్ వర్కర్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, ఎన్ఆర్ఎస్ఏ కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గత కొంతకాలంగా ఆ ప్రాంతంలోని ఇళ్ల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని, అంతేకాకుండా గత ఏడాది కాలంలో రిజిస్ట్రేషన్ అయిన ఇళ్లకు కూడా నిర్మాణ అనుమతులు అధికారులు ఇవ్వడం లేదని బండి రమేష్ మంత్రికి వివరించారు. దీంతో గత 40 ఏళ్లుగా అక్కడ నివాసం ఉంటున్న స్థానిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఇళ్ల నిర్మాణాలు ఆగిపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించినట్లు బండి రమేష్ తెలిపారు. సమస్య ఎక్కడ ఏర్పడిందో స్వయంగా అధికారులతో మాట్లాడి తెలుసుకుని, త్వరితగతిన పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని బండి రమేష్ స్పష్టం చేశారు.

## కెటిఆర్, ఎమ్మెల్యే మాయమాటలకు మోసపోకండి..ఆత్మ విమర్శ చేసుకోండి

- బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు కాంగ్రెస్ నేత యుగంధర్ రెడ్డి పిలుపు



**బాలానగర్, మే 23 (ప్రజా జ్యోతి) :** బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను మరోసారి మాయమాటలు చెప్పి మోసం చెయ్యడానికి కేటీఆర్, కూకట్ పల్లి ఎమ్మెల్యే రంగం సిద్ధం చేస్తున్నారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు. 25 వ తేదీన కూకట్ పల్లి ఎన్.కె.ఎన్.ఆర్. గార్డెన్ లో విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం అందుకు నిదర్శనమని అన్నారు. గతంలో అనేక సందర్భాల్లో ముఖ్యంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఎన్నిక ముందు అనేక బహిరంగ సభల్లో తెలంగాణ ఉద్యమంలో పోరాడిన ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు ఇస్తామని కెటిఆర్ చెప్పిన మాటలు వాస్తవం కాదా అని గుర్తుచేశారు. కెటిఆర్ మాటలకు ఆహా..ఓహో..అంటూ వత్తాసు పలికిన ఎమ్మెల్యే కూడా అవే మాయమాటలు చెప్పి తెలంగాణ ఉద్యమంలో విరచిత పోరాటం చేసిన తెలంగాణ రాష్ట్ర సమితి కార్యకర్తలకు తీరని అన్యాయం చేశారని పేర్కొన్నారు. పప్పులో కరివేపాకును వేసినట్లు ఎన్నికలు సమీపిస్తున్నాయంటే కార్యకర్తలను వాడుకుని వదిలెయ్యడమే కెటిఆర్, ఎమ్మెల్యే నైజం అని తీవ్రంగా విమర్శించారు. కార్యకర్తలను రెచ్చగొట్టడం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దిట్ట అని పేర్కొన్నారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన మాధవరం కృష్ణారావు ఆయన, ఆయన కుమారుడు దినదినం అభివృద్ధి చెందుతూ కోట్లకు పడగలెత్తారని, ఎమ్మెల్యేను నమ్ముకున్న కార్యకర్తలకు నామినేటెడ్ పదవులుగానీ, అభివృద్ధి చెందిన దాఖలాలు గానీ ఎక్కడా లేవని తీవ్రంగా విమర్శించారు. త్వరలో జరగబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మరోసారి కార్యకర్తలను మోసం చేసి మాయమాటలు చెప్పేందుకు సోమవారం వస్తున్నారని అన్నారు. ముఖ్యంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కెటిఆర్, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చెప్పే మాయమాటలకు మోసపోవద్దని, ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు ఊరట

- ఎమ్మెల్యే కాలె యాదయ్య
- 32 మందికి రూ.13.37 లక్షల చెక్కుల పంపిణీ

**చేవెళ్ల మే 23(ప్రజా జ్యోతి):** ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల మండలం, మున్సిపాలిటీ పరిధికి చెందిన 32 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.13,37,500 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ద్వారా తక్షణ సహాయం అందుతోందని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని



స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, మంగలి కళ్యాణి యాదగిరి, బండారి శైలజ ఆగిరెడ్డి, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు లొంక శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు మహిపాల్ రెడ్డి, గాడిచర్ల శ్రీనివాస్, మాజీ



ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షుడు పడాల రాములు, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ అబ్దుల్ అజీజ్, మాజీ సర్పంచ్ తిప్పని రామ్ రెడ్డి, శివకుమార్ గుప్తా, మహేందర్, ఖదీర్, అబ్దుల్ గని, మల్లేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ రక్షణలో నిరంతరం శ్రమించే పోలీస్ ల ఆరోగ్యంపై సైబరాబాద్ పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి

- పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి...డీసీపీ రితీరాజ్
- బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉచిత వైద్య శిబిరం

**బాలానగర్, మే 23 (ప్రజా జ్యోతి) :** సమాజ రక్షణలో నిరంతరం శ్రమించే పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై సైబరాబాద్ పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. విధి నిర్వహణలో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న సిబ్బంది కోసం బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో శనివారం భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కూకట్ పల్లి డీసీపీ రితీరాజ్ (ఐపీఎస్) ఆధ్వర్యంలో జరిగిన ఈ హెల్త్ క్యాంప్‌నకు విశేష స్పందన లభించింది. శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తూ, మానసిక, శారీరక ఒత్తిడికి లోనవుతున్న పోలీసుల సంక్షేమం కోసం సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కూకట్ పల్లి డీసీపీ రితిరాజ్ తెలిపారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో జరిగిన ఈ శిబిరంలో కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని బాలానగర్, కూకట్ పల్లి, అల్లాపూర్ ప్రాంతాలకు చెందిన లా అండ్ ఆర్డర్, అలాగే ట్రాఫిక్ విభాగానికి చెందిన సుమారు 157 మంది పోలీస్ సిబ్బంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు.







ప్రముఖ 'సింధు హాస్పిటల్' సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు సిబ్బందికి కీలకమైన పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా పోలీసులలో ఒత్తిడి, జీవనశైలి లోపాలను గుర్తించేందుకు వీలుగా... విటమిన్-డి, విటమిన్-బి12, హెచ్‌బిఏ 1సీ, హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు. పరీక్షల అనంతరం వైద్యులు సిబ్బందికి ఆరోగ్య సూత్రాలను, తగిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి, బాలానగర్, అల్లాపూర్ పరిధిలోని సీఐలు, డీఐలు, ఎస్ఐలు, ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం డీసీపీ రితీరాజ్, ఐపీఎస్, మాట్లాడుతూ"పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో నిరంతరం మానసిక, శారీరక ఒత్తిడిని ఎదుర్కొంటుంటారు. అందుకే వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక హాస్పిటల్స్, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో తరచూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి. సరైన సమయానికి భోజనం చేయడం, యోగా, ధ్యానం వంటివి దినచర్యలో భాగం చేసుకోవాలి. సిబ్బందికి మెరుగైన వైద్య సేవలు అందించిన సింధు హాస్పిటల్ బృందానికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు."

# శంకరన్న అండతో శక్తివంతంగా పనిచేయండి..

- ఆయన భారాన్ని మోస్తున్నారు.. ఆ భారాన్ని మీరు తగ్గించండి..
- బిజెపి ఓట్ చోరి కుట్రలను సమర్ధవంతంగా అడ్డుకోండి..
- గత అధ్యక్షుల పనితీరు వల్లనే కాంగ్రెస్ పార్టీ ఘన విజయం..
- రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుడు నరసింహారెడ్డి..
- నూతన అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేత..
- పాత అధ్యక్షులు ఆదర్శంగా పనిచేయండి..
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపు

**కొత్తూర్ మే 23 (ప్రజా జ్యోతి):** శంకరన్న లాంటి అంకితభావం కలిగిన వ్యక్తి మీకు అండగా ఉన్నాడు.. ఆయన అండతో శక్తివంతంగా పని చేయండి.. కాంగ్రెస్ పార్టీ మరింత విస్తరించండి.. తెలంగాణలో ఓటు చోరీ ద్వారా కుట్రలకు కోరుకుంటున్నా బిజెపి ఆటలు సాగనివ్వకండి.. గత అధ్యక్షుల పనితీరుతో కాంగ్రెస్ గెలిచింది.. మీ పనితీరుతో కాంగ్రెస్ ను మరోసారి నిలబెట్టండి.. అని రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు నరసింహారెడ్డి కోరారు. షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ అధ్యక్షులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి ఆయన నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక విధి విధానం ప్రకారం ముందుకు వెళ్లే కాంగ్రెస్ పార్టీలో నాలుగేళ్లకు ఓసారి అధ్యక్షులను మార్చాలని నిర్ణయం జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ గారికి, రాహుల్ గాంధీని తీసుకున్నారని, ఆ ప్రకారమే రాష్ట్రంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, వైసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుల ఎంపిక మున్సిపాలిటీలు, మండలాల వారీగా జరిగిందని వెల్లడించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జిల్లా వ్యాప్తంగా ఎన్నో కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని పార్టీ ప్రతిష్టను పెంచేందుకు కృషి చేశారని ప్రశంసించారు. పార్టీ భారాన్ని మొత్తం మోసే శక్తి ఆయనకు ఉన్నప్పటికీ కొంత అధ్యక్షులు కూడా ఆయనకు అండగా ఉండి పార్టీని ముందుకు నడపాల్సిన అవసరం ఉందని, ఎందుకంటే నాటికన్నా నేడు తీవ్ర ఒత్తిడి పార్టీ మీద ఉందని గుర్తు చేశారు. గత అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలకపాత్ర పోషించాలని ప్రశంసించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు



బిజెపి సర్ కార్యక్రమం ద్వారా తమ వ్యతిరేక ఓట్లను తొలగించేందుకు చేస్తున్న కుట్రలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం పార్టీ ద్వారా బిఎల్ఓ లను తయారు చేయడం జరిగిందని, ప్రతి అంశాన్ని పరిశీలించి ఓటు చోరీ అడ్డుకోగలిగితేనే రేపటి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎక్కడ పెద్ద కార్యక్రమం జరిగిన ముందుండి స్పందించే నాయకుడు వీర్లపల్లి శంకర్ అని ప్రశంసించారు. ఆయన పూర్తిస్థాయిలో నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టారని, మండల అధ్యక్షులు మెరుగ్గా పనిచేసే వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు . సమర్థవంతంగా పనిచేసే పార్టీకి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

**అధ్యక్షులు పార్టీ ప్రతిష్టను నిలబెట్టాలి..**
**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపాలిటీ అధ్యక్షులు గ్రామాల నుంచి మొదలుకొని పట్టణాల వరకు పార్టీ ప్రతిష్టను నిలబెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో అధ్యక్షులుగా ఎన్నికైన నాయకులు గత ప్రభుత్వంతో సమర్థవంతంగా పోరాడి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించాలని ప్రశంసించారు. వారి అడుగుజాడల్లో నేను నడుస్తూ కొత్త అధ్యక్షులు కూడా అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి షాద్ నగర్ నియోజకవర్గానికి అధికారంలో లేని రోజుల్లో నుంచి ఎంతో అండగా ఉన్నారని ప్రశంసించారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన అందిస్తున్న సేవలు పార్టీ ప్రతిష్టను ఇనుమడింపజేస్తున్నాయని అన్నారు. నూతన అధ్యక్షులను ప్రకటించేందుకు ఇక్కడికి వచ్చిన ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



అధ్యక్షుల నియామకం సంపూర్ణం..

షాద్ నగర్ నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలు, ఆరు మండలాలకు సంబంధించిన అధ్యక్షుల ఎంపిక నియామకం విజయవంతంగా పూర్తయింది.షాద్ నగర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నలమోని శ్రీధర్, కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, మిగతా మండలాల అధ్యక్షులకు నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆశయాలకు, ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ విజయానికి అంకితభావంతో కృషి చేస్తామని పేర్కొన్నారు. నేతలు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటా..**
**కొందుర్గు మండల అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి..**

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తానని, కార్యకర్తల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని కొందుర్గుకు మండల పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియామక పత్రం అందుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని జనాల్లోకి తీసుకువెళ్లి ప్రజల్లో పార్టీ ప్రచారాన్ని విస్తృతం చేస్తానని హామీ ఇచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు నరసింహారెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణారెడ్డి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పుస్తెలతాడు చోరీలో వ్యక్తికి రిమాండ్

- సీసీ ఫుటేజీల ఆధారంగా పోలీసుల అదుపులోకి వ్యక్తి
- పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు



**యాచారం, మే 23 (ప్రజాజ్యోతి):** వృద్ధురాలి వద్ద బంగారం చోరీ చేసి పోలీసుల అదుపులోకి తీసుకున్న వ్యక్తిని రిమాండ్ కు తరలించినట్లు సీఐ నందీశ్వర్ రెడ్డి చెప్పారు. ఈ నెల 22న గాండ్లగూడలో వృద్ధురాలైన దేవరకొండ పోచమ్మ (70) ఇంట్లో ఎవరూ లేరని నిర్ధారించుకొని వృద్ధురాలితో మాటలు కలిపి బురిడీ కొట్టించి మూడున్నర తులాల బంగారు పుస్తెలతాడు, బంగారు గుండ్లను గుర్తు తెలియని దుండగుడు బలవంతంగా దొంగిలించి అక్కడి నుంచి పరారయ్యాడు. అయితే బాధితురాలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి కేసును వేగవంతం చేశారు. ఈ క్రమంలో శనివారం సిసి ఫుటేజీల ఆధారంగా బంగారం దొంగిలించిన వ్యక్తి అచ్చంపేటలో ఉన్నట్లు గుర్తించి వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. అతడిని విచారించగా కట్ట గట్టారెడ్డి (27)గా గుర్తించారు. గట్టారెడ్డి పై పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయని చెప్పారు. విచారణ అనంతరం అదుపులోకి తీసుకున్న గట్టారెడ్డిని రిమాండ్ కు తరలించినట్లు సీఐ వెల్లడించారు.

# సెంట్రింగ్ కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కారమయ్యే వరకు వారికి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దుతు ఉంటుంది

– బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



**కుత్బుల్లాపూర్ మే 23(ప్రజా జ్యోతి ):** నగరంలోని ఇందిరాపార్క్ వద్ద గల ధర్నా చౌక్ వద్ద "గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు" ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన "సెంట్రింగ్ పని బంద్" ధర్నా కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ హాజరై ధర్నాకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకమత్యమే మహాబలమని, సెంట్రింగ్ కార్మికులంతా ఒకతాటిపై ఉండి సమస్యల పరిష్కారానికి పోరాడినప్పుడే వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కారమవుతాయన్నారు. భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికులకు కార్మిక శాఖ నుంచి శాశ్వత గుర్తింపు కార్డుతో పాటు 55 సంవత్సరాలు నిండిన ప్రతీ కార్మికుడికి 3000 రూపాయల పెన్షన్ సదుపాయాన్ని కల్పించాలి. భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుడికి ఈఎస్ఐ ఆసుపత్రిలో వైద్య సదుపాయం కల్పించాలి. నిర్మాణ సమయంలో ప్రమాదవశాత్తు మరణించిన భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికులకు కార్మిక శాఖ నుంచి ప్రభుత్వ వారి చెల్లించి నష్టపరిహారాన్ని 20 లక్షలకు పెంచాలి.సంక్షేమ బోర్డు తో సంబంధం లేకుండా సెంట్రింగ్ కార్మికుడు ప్రమాదాల బారిన పడితే పోలీస్ స్టేషన్లో నమోదైన ఎఫైర్ ప్రామాణికంగా చేసుకొని నష్టపరిహారం చెల్లించాలి. సెంట్రింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తామని, సెంట్రింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించేంత వరకు బిఆర్ఎస్ పార్టీ వారికీ మద్దతుగా నిలిచి సెంట్రింగ్ కార్మికుల సమస్యల పై పోరాడేందుకు టిఆర్ఎస్ పార్టీ వారికి మద్దతుగా ఉంటుందని అన్నారు.భవన నిర్మాణ ప్రాంతాలలో తరచూ సెంట్రింగ్ మెటీరియల్ దొంగతనానికి గురవుతుంది, అట్టి మెటీరియల్ను దొంగిలించిన వారిపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.సెంట్రింగ్ మెటీరియల్ ను దొంగతనంగా కొనుగోలు చేసే స్క్రాప్ దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి.రైల్వే మెటీరియల్ మాదిరిగానే సెంట్రింగ్ మెటీరియల్ కు ప్రత్యేక గుర్తింపునిస్తూ దొంగతనాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సెంట్రింగ్ పద్ధతిలో ఉన్న వారికి ప్రతి అమావాస్యకు చట్టబద్ధంగా సెలవుదినంగా ప్రకటించి కార్మిక మరియు పోలీస్ శాఖల సహకారం అందేలా చూడాలి.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి.కృష్ణ, చైర్మన్ ఎస్ పరశురాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండి. చాంద్ పాషా, జై దుర్గ భవాని సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కుంట వేణుగోపాల్, షాపూర్ నగర్ జోన్ అధ్యక్షులు మక్బుల్, దుండిగల్ జోన్ అధ్యక్షులు సదానందం, ఉపాధ్యక్షులు సిహెచ్. సత్తిబాబు, కుంటి వీరేష్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, కోశాధికారి ఎం.వీరేష్, శివశంకర్, శ్రీనివాస్, వివిధ వివిధ సంఘాల కార్యవర్గ సభ్యులు బి.యాదగిరి, పి.వీరేష్, వి.రాకేష్, ఈశ్వర్, కృష్ణ, మహంకాళి రావు, సత్యనారాయణ, ముని, సంజీవులు వెంకటేశ్వరరావు, ఇంద్రసేనారెడ్డి, నరసింహారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యువ ప్రతిభ గుర్తింపుకు యువజన క్రీడా వారోత్సవాలు



**హైదరాబాద్, మే 23 (ప్రజా జ్యోతి) :** యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను గుర్తించి వారికి ప్రోత్సాహం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నిర్వహించిన యువజన క్రీడా వారోత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా ఘన విజయాన్ని సాధించాయని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన యువజన క్రీడా వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఎండీ, కమిషనర్ యూత్ సర్వీసెస్ డాక్టర్ ఏ.సోనీ బాలాదేవితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన జాబ్ మేళాల్లో ఎంపికైన యువతకు నియామక పత్రాలను అందజేయడంతో పాటు, మే 21న నిర్వహించిన స్పోర్ట్స్ డే పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మెడల్స్, ట్రోఫీలు ప్రదానం చేశారు. అలాగే 6 రోజులపాటు నిర్వహించిన వివిధ క్రీడా, సాంస్కృతిక, యువజన కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన సేవల శాఖ జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్, స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ భాషా, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి, డీట్ డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, టాస్క్ సీఈవో నితిన్ రెడ్డి పాల్గొన్నారు.

## వ్యకాసం మహాసభలను జయప్రదం చేయాలి

తెలంగాణ వ్యకాసం జిల్లా అధ్యక్షుడు అంజయ్య మండల కేంద్రంలో మహాసభల సన్నాహక సమావేశం

– జూన్ 7న కొత్తపల్లిలో వ్యకాసం 12వ మహాసభలు



**యాచారం, మే 23 (ప్రజాజ్యోతి):** కొత్తపల్లిలో జూన్ 7న జరగనున్న వ్యవసాయ కార్మిక సంఘం మండల 12వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య చెప్పారు. శనివారం మండల కేంద్రంలో సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మహాసభల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడారు. భూమి,ఉపాధి లేని పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం పనిచేస్తుందన్నారు. కరువులో కూలీలను ఆదుకుంటున్న ఉపాధి హామీ పథకాన్ని బిజెపి రద్దు చేయాలన్న కుట్రతో చట్టంలో మార్పులు చేసి చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. మహాత్మా గాంధీ పేరుతో ఉన్న చట్టాన్ని విబిజి రామ్ చట్టంగా మార్చడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడంతో మధ్యతరగతి ప్రజలపై మరింత పెనుబారం మోపిందన్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలన్నారు. పరిశ్రమల పేరుతో బలవంత భూసేకరణ ఆపాలన్నారు. భూములు కోల్పోయిన వారికి పూర్తిగా పరిహారం ఫ్లాట్లు ఇవ్వకుండానే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం మానుకోవాలని హెచ్చరించారు. వీటన్నిటి నేపథ్యంలో జరిగే మహాసభల్ని అంతా విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పలువురు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువులు వాడండి.. నేల ఆరోగ్యం కాపాడండి

– రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల సూచనలు





**చేవెళ్ల, మే 23(ప్రజా జ్యోతి):** రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు ఎక్కువగా వాడితేనే భూమి ఆరోగ్యం పరిరక్షితమవుతుందని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు సూచించారు. చేవెళ్ల మండలం ఖానాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సింధుజ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమంలో డాక్టర్ టి. అంజయ్య, డాక్టర్ కనకదుర్గ పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు.
డాక్టర్ టి. అంజయ్య మాట్లాడుతూ.. గ్రామంలో ప్రధానంగా సాగు చేస్తున్న క్యారెట్, బీట్‌రూట్, మిరప పంటల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి నివారణ మార్గాలను వివరించారు. రైతు పొలాలను సందర్శించి క్యారెట్ పంటలో తలెత్తిన సమస్యలను గుర్తించి తగిన సూచనలు ఇచ్చారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన సమావేశంలో రైతులు యూరియాను అవసరమైన మేరకే వినియోగించాలని, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. సేంద్రియ ఎరువుల వాడకం పెంచితే భూమి సారవంతం అవుతుందని తెలిపారు. డాక్టర్ కనకదుర్గ వరి పంట రకాలు, వాటిలో వచ్చే సమస్యలు, నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ మాట్లాడుతూ.. రైతులకు సమయానుకూలంగా శాస్త్రీయ సలహాలు అందించడం అభినందనీయమన్నారు. మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ మాట్లాడుతూ.. రైతులు పచ్చిరొట్ట పైరులు సాగు చేసి భూమిలో కలియదున్నడం ద్వారా భూసారం పెరుగుతుందని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం

– ఊరెళ్లలో తాగునీటి సమస్యకు పరిష్కారం

– బోరు మోటార్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల మే 23(ప్రజా జ్యోతి):** ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఊరెళ్ల వార్డులో తాగునీటి సమస్య పరిష్కారానికి పాత బోరులో కొత్త మోటార్‌ను ఏర్పాటు చేసి శనివారం ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రజలకు ఎక్కడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాల్లో కొత్త బోర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, మాజీ సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎప్పటికప్పుడు రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లు

– సాధ్యమైనంతగా కొనుగోళ్లలో జాప్యం నివారణ

– వర్షాల నేపథ్యంలో కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం

– ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలి



**యాచారం, మే 23 (ప్రజాజ్యోతి):** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు సౌకర్యాలు కల్పించాలని రైతులు కోరారు. నందివనపర్తిలో ఐకెపి, చింతపట్లలో ఐకెపి, యాచారంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నాయి. మూడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో రైతులకు కొంతమేర చిన్నచిన్న ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాటిని అధిగమించి రైతుల నుంచి ధాన్యం ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తున్నట్లు కేంద్రాల నిర్వహకులు చెప్పారు. యాచారం కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు 120 మంది రైతుల నుంచి 8000 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయగా 800 క్వింటాళ్ల ధాన్యం నిల్వ ఉందన్నారు. చింతపట్లలో 119 మంది రైతుల నుంచి 4951 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయగా మరో 5 వేల క్వింటాళ్ల ధాన్యం నిల్వ ఉందన్నారు. నంది వనపర్తి లో 74 మంది రైతుల నుంచి 3105 క్వింటాళ్లు కొనుగోలు చేయగా 1200 క్వింటాళ్లు నిల్వ ఉందని చెప్పారు. రైతులకు ధాన్యం ఆరబోసేందుకు పడాలు, గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. ధాన్యం తేమ విషయంలో కొంతమేర ఆలస్యం జరుగుతుందని ధాన్యంలో తేమశాతం వచ్చాకే ధాన్యం కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. లారీలు అన్లోడ్ చేయడంలో మిల్లుల వద్ద కొంత మేర జాప్యం కలుగుతుందని అయినప్పటికీ పై అధికారుల ఆదేశాల మేరకు రైతుల ధాన్యం మొత్తం కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు. ప్రధానంగా వర్షాకాలం రానుండడంతో కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తున్నామని చెప్పారు.

### ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను ముమ్మరం చేసింది. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలి. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలి. ధాన్యం కొనుగోలులో కొన్ని నిబంధనలు ఎత్తివేసి ధాన్యం కొనుగోలు చేయాలి. తేమ శాతం మినహాయించి తరుగు, కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి. రైతులకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలి.

– యాచారం సర్పంచ్ మస్కు అనిత

## చేవెళ్లలో 'హ్యాపీ సండే' హంగామా..!

– 99 రోజుల ప్రణాళికలో భాగంగా నేడు ప్రత్యేక కార్యక్రమాలు

– యోగా, డాన్స్, ఆటలు.. అందరికీ ఫ్రీ ఎంట్రీ

– మున్సిపల్ కమిషనర్ యాదగిరి



**చేవెళ్ల మే 23(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పట్టణ ప్రజలకు ఆహ్లాదం పంచేందుకు '99 రోజుల ప్రణాళిక'లో భాగంగా ఆదివారం 'హ్యాపీ సండే' కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ యాదగిరి తెలిపారు. రోజువారీ ఒత్తిడికి చెక్ పెట్టేలా వినోదం, ఆరోగ్యం, క్రీడలను మేళవించి ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. రేపు ఉదయం 6:30 గంటలకు చేవెళ్ల మోడల్ స్కూల్‌లో నిర్వహించే ఈ వేడుకల్లో యోగా, డాన్స్, వాకింగ్, వినోదాత్మక ఆటలు, పలు క్రీడా కార్యక్రమాలు ఉండనున్నాయి. పిల్లలు, యువత, పెద్దలు తమ ప్రతిభను ప్రదర్శించుకునే అవకాశం కల్పించారు. పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ అధికారులు కోరారు. ప్రవేశం అందరికీ ఉచితమని తెలిపారు

# హిందూ ధర్మం విశిష్టతను తెలుసుకోవాలి

– గ్రామాల్లో కొనసాగుతున్న హిందూ సమ్మేళనం సన్నాహక సమావేశాలు

– స్టేషన్ తిమ్మాపూర్, కొత్తూరు తండాలో గోడ పత్రిక విడుదల చేసిన కమిటీ సభ్యులు





**కొత్తూర్ మే 23 (ప్రజా జ్యోతి):** హిందూ ధర్మం విశిష్టతను ప్రతి భారతీయుడు తెలుసుకోవాలని వాడవాడల ఏర్పాటు చేస్తున్న హిందూ సమ్మేళనాలు జయప్రదంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగానే ఈ నెల 25న సోమవారం సాయంత్రం కొత్తూరు పురపాలక కేంద్రంలోని పెంజర్ల రహదారిలో గల బండారి గ్రౌండ్లో నిర్వహించనున్న భారీ బహిరంగ హిందూ సమ్మేళనం సభ కోసం కొత్తూరు ఉప మండలం పరిధిలోని ఇన్ముల్ నర్వ, రంగాపూర్, కొత్తూరు, స్టేషన్ తిమ్మాపూర్, తిమ్మాపూర్, కుమ్మరిగూడ, అక్కివేనిగూడ, తాళ్లగూడ, మల్లాపూర్, మల్లాపూర్ తాండ, కొత్తూరు తండాల పరిధిలో సన్నాక సమావేశాలు ముగింపు దశకు చేరుకున్నాయి. శనివారం కొత్తూరు తాండ, స్టేషన్ తిమ్మాపూర్ లో సమ్మేళనం కమిటీ పర్యటించింది. సమ్మేళనం విజయవంతానికి హిందూ బంధువులు గడప దాటి బయటి ప్రపంచానికి తామంతా ఒక్కటేనన్న సంకేతాన్ని తెలియజేస్తూ గళం విప్పాలని కోరారు. అనంతరం గోడ పత్రికలు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు విష్ణు చారి, సభ్యులు సుదర్శన్ గౌడ్, నాగరాజు చారి పాల్గొనగా.. కొత్తూరు తండాలో రవి నాయక్, సోమ్లా నాయక్, గోవింద్ నాయక్, అంజి నాయక్, స్టేషన్ తిమ్మాపూర్ లో డోలి రవీందర్, పాశం కృష్ణ, శివకుమార్ గౌడ్, తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గాలివానకు కూలిన బ్యానర్లు

– దెబ్బతిన్న సాయన్న విగ్రహం మెట్లు.. బ్యానర్లు తొలగించాలి



**చేవెళ్ల, మే 23(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పుట్టినరోజు సందర్భంగా శంకర్‌పల్లి చౌరస్తాలో మహనీయుల విగ్రహాల వద్ద ఏర్పాటు చేసిన బ్యానర్లు గాలివానకు ఊడిపోయాయి. ఈ ఘటనలో పండుగల సాయన్న విగ్రహం వద్దకు వెళ్లే మెట్లు దెబ్బతిన్నాయి. దీంతో అక్కడికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు సమీపంలోనే బ్యానర్ కటౌట్ పడిపోవడంతో ఆ మార్గంలో వెళ్లే వాహనదారులకు కూడా ఇబ్బందులు ఎదురై ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు తెలిపారు. ప్రమాదం జరగకముందే మున్సిపల్ అధికారులు స్పందించి ఊడిపోయిన బ్యానర్లు తొలగించి, విరిగిపోయిన మెట్లను మరమ్మతు చేయాలని కోరుతున్నారు.

## అవినీతి అధికారుల వెనుక ఉన్న ప్రతి ఒక్కరిని అరెస్టు చేయాలి

– సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.



**కుత్బుల్లాపూర్ మే 23(ప్రజా జ్యోతి ):** మేడ్చల్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ వంశి మోహన్ 100 కోట్ల పైబడి అవినీతిని కనిపెట్టిన ఏసీబీ అధికారులు దానికి ప్రధానమైన కారకులను కూడా కనిపెట్టి అవినీతిపరులను కటకటాల వెనకాలకు పంపించాల్సిందిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ నేడు పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో మేడ్చల్ జిల్లాలోని వేలాది ఎకరాల ప్రభుత్వ భూమి ఆయా మండలాల్లో కబ్జాలకు గురైందని, ఆ కబ్జాలు ఏ ఒక్కరి వల్ల సాధ్యం కాదని దాని వెనకాల ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకుల హస్తం లేకుండా జరగదన్నారు. గతంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్గా పనిచేసిన ఆమెయ్ కుమార్, ఇప్పటి డిప్యూటీ కలెక్టర్ వంశీ మోహన్, మొన్న అరెస్ట్ అయిన జలమండలి అధికారి అనంతలక్ష్మి కుమార్ లాంటివారు అనేకమంది అవినీతికి పాల్పడడం వారి దగ్గర వందల కోట్ల విలువైన డబ్బులు స్థలాలు వస్తువులు దొరకడం చూస్తుంటే ప్రభుత్వ వ్యవస్థలో అవినీతి ఎంత విస్తరించిందో అర్థం అయిందని కావున ఏసీబీ అధికారులు అవినీతిలో దొరికిన ప్రభుత్వ అధికారులపై మాత్రమే దృష్టి పెట్టకుండా వారికి సహకరించిన ప్రతి ఒక్కరిని చట్టరీత్యా శిక్షించాలని కోరారు. ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి వాటిని ప్లాట్లుగా మార్చి బిల్డింగులుగా చేసేందుకు రెవెన్యూ వ్యవస్థ, మున్సిపల్ వ్యవస్థ, ఎలక్ట్రికల్ వ్యవస్థ, వాటర్ వర్క్స్ వ్యవస్థ లు అవసరమైతయని కాబట్టి పై అధికారులు చేసిన అవినీతిలో ఈ వ్యవస్థల నుండి ఎవరో ఒకరు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సహకార అందించాల్సిందేనని అలాంటి వారిని గుర్తించి శిక్షించాల్సిందేనని డిమాండ్ చేశారు. దొరికిన అధికారులను మాత్రమే శిక్షిస్తే అవినీతిని రూపుమాపలేమని దానికి అసలు కారణమైనటువంటి కారకులను గుర్తించి శిక్షిస్తే భవిష్యత్తులో అవినీతిని రూపుమాపవచ్చు అని అన్నారు.

## హనుమాన్ ఆలయంలో అన్నదాన సేవ

– పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల మే 23(ప్రజా జ్యోతి):** చేవెళ్లలోని గుండం వద్ద హనుమాన్ దేవాలయంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా రెండో శనివారం ప్రత్యేక అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ 18 వ వార్డు కౌన్సిలర్ మంగలి కళ్యాణి యాదగిరి, అత్తెలి రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..అన్నదానం మహాదానమని, సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు, శైలజ ఆగి రెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## మాదాపూర్ శిల్పారామములో సమ్మర్ ఆర్ట్ క్యాంప్ నేటితో ముగిసింది

–డాక్టర్ అడపా భరణి శిష్య బృందం చే కూచిపూడి భరతనాట్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి, మే 23 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో గత పదిహేను రోజులనుండి నిర్వహసితున సమ్మర్ ఆర్ట్ క్యాంపు శనివారం తో ముగిసింది.నేర్చుకున్న పిల్లలు పెద్దవాళ్ళు అందరు వారు ఇన్ని



రోజులు తయారు చేసిన మట్టి తో చేసిన కుండలు , పెన్సిల్ స్కెచ్, క్లే టాయ్స్,పటచిత్ర పెయింటింగ్, యాక్రిలిక్ పెయింటింగ్, మధుబని పెయింటింగ్, వాటర్ కలర్స్,సీషెల్ క్రాఫ్ట్ ని ప్రదర్శన శాలలో పెట్టారు. వచ్చిన సందర్శకులు తిలకించి అభినందించారు.నేర్పించిన గురువులని సన్మానించారు.పాల్గొన్న వారందరికీ ప్రశంసాపత్రాలు అందచేశారు.శనివారం సాంస్కృతిక కార్యక్రమాలలో బెంగళూరు నుండి విచ్చేసిన కుమారి నిత్య భరతనాట్య ప్రదర్శనలో షడక్షర కౌతం,వేంకటాచల నిలయం,శివ స్తుతి,భజన, తిల్లాన అంశాలను ప్రదర్శించారు.డాక్టర్ అడపా భరణి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో కొలువైతే గణపతిమ్,హంసధ్వని జతిస్వరం, భూపాళం తిల్లాన, మాతే మలయధ్వజ, ప్రహ్లాద శబ్దం, శివ పంచాక్షరీ అంశాలను కళాకారులూ సాధ్విక, ధాత్రి, సంయుక్త, జాన్వీ,రామ హృదయ, రాజేశ్వరి,హాసిని,కీర్తన, నియతి, రఘునందిని లు ప్రదర్శించి మెప్పించారు.

## ఖైరతాబాద్ జలమండలి కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ధర్నా

– ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఖైరతాబాద్లో తాగునీటి సమస్యల పరిష్కారం కోరుతూ ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు జలమండలి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జంట నగరాల్లో తాగునీటి కొరత తీవ్రంగా ఉందని, అవసరమైన 750 ఎంజీడీలకు బదులుగా 550 ఎంజీడీల నీరే సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. రోజుకు 12 వేల ట్యాంకర్ల ద్వారా నీరు పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వం చెబుతుండటం పైపులైన్ సరఫరా సరిగా లేదనే విషయాన్ని స్పష్టం చేస్తోందని విమర్శించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో రెండు నెలలుగా నీటి సమస్య కొనసాగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించకపోతే మరింత పెద్ద ఎత్తున ఆందోళనల కార్యక్రమంచేపడతామని హెచ్చరించారు.

# కౌకూర్ ప్రాంత సమస్యలపై జోనల్ కమిషనర్‌కు వినతిపత్రాలు

– మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి





**అల్వాల్, మే 23 (ప్రజా జ్యోతి):**మల్కాజిగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సూచనల మేరకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ను కలిసి కౌకూర్, భారత్ నగర్, మల్లికార్జున నగర్, శ్రీరామ్ కాలనీ, సమాల లక్ష్మి నగర్ ప్రాంతాలకు సంబంధించిన పలు మౌలిక వసతుల సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన నాయకులు, అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని కోరారు. ముఖ్యంగా సీసీ రోడ్ల నిర్మాణం, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, వీధి దీపాల సమస్య పరిష్కారం, పార్కుల అభివృద్ధి, అంతర్గత రహదారుల నిర్మాణం వంటి పలు అంశాలను వినతిపత్రంలో ప్రస్తావించారు. అలాగే జనప్రియ ఆర్కేడియా, విల్లా ఆర్కిడ్స్ మరియు ప్రశాంత్ విహార్ కాలనీలలో ప్రతి వర్షాకాలంలో తీవ్రంగా ఎదురవుతున్న వర్షపు నీటి నిల్వ సమస్యపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సమస్య కారణంగా స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే రైన్ స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను చేపట్టాల్సిన అవసరం ఉందని నాయకులు కమిషనర్‌కు వివరించారు.

ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న కమిషనర్ సంచిత్ గంగ్వార్ సానుకూలంగా స్పందించారు. సంబంధిత శాఖ అధికారులతో సమగ్రంగా పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్తూ ప్రజలకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య, ధర్మారావు, గోనారం అంజి రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అసమర్ధత వల్లే రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు

– రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ఆగ్రహం

– ధాన్యం కొనుగోళ్లలోపూర్తిగా విఫలమైందని కౌంటర్

– ధాన్యం కొనుగోళ్లు, రైతుల ఇబ్బందులను ప్రస్తావిస్తూ శనివారం మీడియా ప్రకటన రిలీజ్ చేసిన ఎమ్మెల్సీ కొమరయ్య

– ఆరుగాలం కష్టించి ధాన్యం తీసుకొస్తే షరతుల పేరుతో వేధిస్తారా.. వర్షాలు పడితే పరిస్థితి ఏంటని సూటి ప్రశ్న

– ప్రభుత్వ అసమర్థత, ముందుచూపులేకపోవడం వల్లే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన

– త్వరలో రైతు గోస – బీజేపీ భరోసా పేరుతో రైతుల కల్లాలను సందర్శిస్తాం

– పూర్తిస్థాయిలో ధాన్యం కొనేవరకు ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని వార్నింగ్



**శేరిలింగంపల్లి, మే 23 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో రైతులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో 20 రోజులుగా ఇంకా కల్లాల్లోనే ధాన్యం పేరుకుపోయిందన్నారు. ఈమేరకు శనివారం తన క్యాంపు కార్యాలయం నుంచి ఓ మీడియా ప్రకటన రిలీజ్ చేశారు.

**అన్నీ దొంగలెక్కలు...**

తెలంగాణలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు ఎమ్మెల్సీ మల్క కొమరయ్య. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు, స్పష్టమైన సూచనలున్నప్పటికీ ప్రభుత్వం వద్ద స్పష్టమైన ప్రణాళిక లేకపోవడంతో ధాన్యం కొనుగోళ్లలో జాప్యం ఏర్పడిందన్నారు. ఆ రబీసీజన్ ఇప్పటికే 4.8 లక్షల మెట్రిక్ టన్నులు (80%) సేకరించామని ప్రభుత్వం దొంగలెక్కలు చెప్పడం సిగ్గుచేటన్నారు.ఈ ప్రభుత్వానికి కొనుగోళ్లపై చిత్తశుద్దే ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా కల్లాల్లోనే వేల టన్నుల ధాన్యం ఎందుకు పేరుకుపోయిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**కొనడం చేతగాకే... కొర్రీలు..**

ఈ ప్రభుత్వానికి పాలనలో అనుభవలోపం స్పష్టంగా కనిపిస్తోందని చురకలంటించారు ఎమ్మెల్సీ కొమరయ్య. ధాన్యం కొనుగోళ్లు చేయాలని కేంద్రం నుంచి స్పష్టమైన సూచనలున్నప్పటికీ..తేమ పేరుతో 4% తరుగు, గన్నీ సంచుల కొరత, లారీలు లేకపోవడం, కనీస మద్దతు ధర ఇవ్వకపోవడం వంటి ఇబ్బందులు ఎందుకు ఎదురవుతున్నాయని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ పనితీరుకు నిదర్శనం అన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసి రైతులు నష్టపోతున్నారని మండిపడ్డారు.

**రైతుల ప్రాణాలంటే లెక్కలేదా..?**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్నే కాదు.. రైతులను నిండా ముంచింది. వీరి వల్లే ఆరుగాలం కష్టించి పంటలు పండించిన రైతులు కల్లాల్లో ధాన్యం కొనే పరిస్థితి లేక ఆవేదనలో ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.అలా రోజుకో చోట రైతులు పిట్టల్లా రాలుతున్నా మీకు పట్టదా అని ఫైర్ అయ్యారు. ఈ ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనన్నారు.వీటికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

**ధాన్యం కొనేదాకా వదిలేదే లేదు...**

షరతులు లేకుండా రైతులు పండించిన ప్రతి గింజను కొనాల్సిందేనన్నారు కొమరయ్య. ఇప్పటికైనా రికార్డుస్థాయిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని గొప్పులు చెప్పుకోవడం కాదు.. క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేసి ఎప్పటికప్పుడు వీలైనంత త్వరలో ధాన్యం సేకరించాలన్నారు. లేకుంటే వచ్చే సోమవారం నుంచి రైతు గోస – బీజేపీ భరోసా పేరుతో ప్రజల్లోకి వెళ్తాం ప్రతిరైతులను కలుస్తాం వారి తరపున ధాన్యం కొనేవరకు కొట్లాడతామని హెచ్చరించారు.

# బిఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు షాక్.. 20 మంది టిఆర్ఎస్‌లో చేరిక

– సామాజిక తెలంగాణే లక్ష్యం : జిల్లా అధ్యక్షులు కుమ్మరి శివశంకర్

– కవితమ్మ నాయకత్వంలో టిఆర్ఎస్ బలోపేతం అవుతుంది బేగరి రాజు






**మొయినాబాద్, మే 23 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలో శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన 20 మంది నాయకులు, కార్యకర్తలు తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీలో చేరారు. తెలంగాణ జాగృతి బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు కుమ్మరి శివశంకర్, తెలంగాణ రక్షణ సేన చేవెళ్ల నియోజకవర్గ నాయకులు బేగరి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎండి అన్వర్ ఖాన్, షేక్ మహమ్మద్ నూర్ భాయ్ పార్టీ కండువాలు కప్పి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సామాజిక తెలంగాణ నిర్మాణమే తమ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువులు మధ్యలో ఆపివేస్తున్నారని, టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పూర్తి విద్యా ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని పేర్కొన్నారు. పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రుల ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందే విధంగా పార్టీ పని చేస్తుందని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ ఎజెండాకు ఆకర్షితులై వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పార్టీలో చేరుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా నజీబ్ నగర్ గ్రామానికి చెందిన నాగారం కృష్ణ యాదవ్, కాశీంభౌలి గ్రామానికి చెందిన సామ సాయి వర్ధన్ రెడ్డి, సజ్జన్‌పల్లి గ్రామానికి చెందిన కత్తుల నరేందర్, సరుపు కృష్ణ,యెన్కెపల్లి గ్రామానికి చెందిన అమర్ యాదవ్, పెండ్యాల గోపాల్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చాకలి విక్రమ్, బొక్క సురేందర్ రెడ్డి, మలని రాజు, ఏనుగుల సంజీవరెడ్డి, గాండ్ల సంతోష్, ఎండి ఇనాయత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో ఘనంగా శ్రీ సాయి శృతి మ్యూజిక్ అకాడమీ సమ్మర్ క్యాంప్ షోకేస్ 2026

కొత్తపేట మాజీ కార్పొరేటర్ పవన్ కుమార్




**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** కొత్తపేట్ డివిజన్ పరిధిలోని కమర్షియల్ ట్యాక్స్ కాలనీ కమ్యూనిటీ హాల్లో శ్రీ సాయి శృతి మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన “సమ్మర్ క్యాంప్ షోకేస్ 2026” కార్యక్రమం ఘనంగా జరిగింది. చిన్నారుల నుంచి సీనియర్ విద్యార్థుల వరకు తమ సంగీత ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ విద్యార్థులను అభినందిస్తూ, పిల్లల్లో ప్రతిభను వెలికితీయడంలో సంగీత శిక్షణా కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు. అకాడమీ నిర్వాహకులు, విద్యార్థులు, తల్లిదండ్రులను అభినందించిన ఆయన విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంగీత ప్రియులు, కాలనీ సభ్యులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్పంచ్ గబ్రు చౌహాన్ కు హిందూ సమ్మేళనానికి కుటుంబ సమేతంగా తరలి రావాలని పిలుపు



**కొత్తూర్ మే 23 (ప్రజా జ్యోతి):** హిందూ ధర్మం విశిష్టతను ప్రతి భారతీయుడు తెలుసుకోవాలని జండగూడెం సుదర్శన్ గౌడ్, ఎర్రవెల్లి నాగరాజు చారి అన్నారు. ఇందులో భాగంగానే హిందూ సమ్మేళన అధ్యక్షుడు విష్ణు చారి నేతృత్వంలో ఈ నెల 25న సోమవారం సాయంత్రం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని పెంజర్ల రహదారిలో గల బండారి గ్రౌండ్లో నిర్వహించనున్న భారీ బహిరంగ హిందూ సమ్మేళనం సభ కోసం కొత్తూరు ఉప మండలం పరిధిలోని ఇన్ముల్ నర్వ, రంగాపూర్,కొత్తూరు,స్టేషన్ తిమ్మాపూర్,తిమ్మాపూర్,కుమ్మరిగూడ,అక్కివేనిగూడ, తాళ్లగూడ,మల్లాపూర్, మల్లాపూర్ తాండ,కొత్తూరు తండాల పరిధిలో సన్నాక సమావేశాలు ముగింపు దశకు చేరుకున్నాయి. శనివారం సిడి తండాలో సర్పంచ్ గబ్రు చౌహాన్ కు,అలాగే పాలకవర్గానికి సమ్మేళనం కమిటీ ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, తండావాసులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్‌కు ముందు అప్రమత్తం జిల్లాలో శాంతి సమావేశాలు నిర్వహించిన - ఎస్పీ స్నేహా మెహ్రా



**వికారాబాద్ ప్రతినిధి, మే 23( ప్రజా జ్యోతి):** రాబోయే బక్రీద్ పండుగను ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా, ఆదేశాల మేరకు వికారాబాద్, పరిగి, తాండూరు సబ్




డివిజన్లలో శాంతి సమావేశాలు నిర్వహించారు. వికారాబాద్‌లో జరిగిన సమన్వయ సమావేశంలో ముస్లిం మత పెద్దలు, ఇమామ్‌లు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎస్పీ పాల్గొన్నారు. పండుగను సామరస్యపూర్వక వాతావరణంలో జరుపుకోవాలని కోరుతూ, శాంతిభద్రతల కోసం పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద సౌకర్యాలు, బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని సూచించారు. సోషల్ మీడియాలో పుకార్లు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు అపోహలకు లోనుకాకుండా పరస్పర సహకారంతో పండుగను విజయవంతం చేయాలని, అవసరమైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని ఎస్పీ సూచించారు. ఈ సమావేశాల్లో డీఎస్పీలు, సీఐలు, మున్సిపల్ అధికారులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువులు వాడకం తగ్గించాలి తాండూర్ శాస్త్రవేత్తలు

**ధారూర్, మే 23( ప్రజా జ్యోతి):** రైతులు రసాయన ఎరువులు వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులను వాడాలని డాక్టర్ భారతి, స్వాతి అన్నారు. శనివారం రైతు ముంగిట్లో శాస్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా గురుదోట్ల గ్రామంలో ఏర్పాటు చేసి, రైతులకు పాలు సూచనలు అందించారు. యూరియా తక్కువ వాడాలని వరి, పత్తి, కందిలో సస్యరక్షణ గురించి వివరించారు. ఏవో సూర్యప్రకాష్,ా్జూా లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలు జాగ్రత్తలు పాటించాలి

- ఈకేవైసి ప్రాబ్లం ఉన్నవారు తప్పకుండా ఈకేవైసి చేయించుకోవాలి
- గ్రూపు వారిగా మెజర్మెంట్ తప్పకుండా ఉండాలి
- ఎం.పీ.డీ.ఓ బి. నర్సింలు





**ధారూర్, మే 23( ప్రజా జ్యోతి):** ఉపాధి కూలీలు జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీఓ బి. నర్సింలు అన్నారు. శనివారం మండలం పరిధిలోని నాగసమందర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కూలీలకు పాలు సూచనలు చేస్తూ మాట్లాడారు. వేసవితాపం అధికంగా ఉన్న నేపథ్యంలో కూలీలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పనిప్రదేశంలో నీడ ఉండేలా చూసుకోవాలన్నారు. తాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కేవైసీ చేసుకొని వారు తప్పకుండా ఈకేవైసి చేసుకోవాలని కూలీలకు సూచించారు. కూలి డబ్బులు ఎప్పటికప్పుడు సంబంధిత బ్యాంకుల ద్వారా చూసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి 57 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్లు అందిస్తుందని దానికి సంబంధించిన పత్రాలు జత చేసి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శికి ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పెన్షన్ తదితర వివరాలు గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ద పూర్తి సమాచారం ఉంటుందని అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ.వో రాములు, టెక్నికల్ అసిస్టెంట్ వినయ్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ అంజిలప్ప పంచాయతీ కరోబార్ నర్సింలు, ఉపాధి హామీ మెట్లు తదితరులు ఉన్నారు.

# అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడిన నిందితుడు అరెస్ట్

- రూ. విలువైన సుమారు 45 తులాల బంగారు ఆభరణాలు బాధితులకు అప్పగింత








**శేరిలింగంపల్లి, మే 23 (ప్రజాజ్యోతి):** అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పోలీసులు వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు మండల్లా శివ అలియాస్ ఎర్ర శివను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడు మండల్లా శివ ఏ ఎర్ర శివ, తండ్రి చిన్నయ్య, వయస్సు 32 సంవత్సరాలు, వృత్తి కూలీ. ప్రస్తుతం పోచమ్మ గుడి సమీపంలోని భూపేష్ గుప్తా కాలనీ, జిల్లగూడ, మీర్‌పేట్, హైదరాబాద్‌లో నివసిస్తున్నాడు. ఇతని స్వస్థలం నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండలం, రామ్ నాయక్ తండా. సుమారు 18 సంవత్సరాల క్రితం జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చిన నిందితుడు తాపీ మేస్త్రి వద్ద పనులు చేసేవాడు. భార్య మల్లేశ్వరి,ముగ్గురు పిల్లలతో కలిసి అద్దె ఇంటిలో నివసిస్తున్నాడు. జల్సాలకు అలవాటు పడి, కూలీ పనితో వచ్చిన ఆదాయం సరిపోకపోవడంతో దొంగతనాలకు అలవాటు పడ్డాడు. మల్కాజిగిరి, సైబరాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో దొంగతనాలకు పాల్పడి పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చినాడు. గతంలో హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన దొంగతనం కేసులో చర్లపల్లి జైలులో రెండు నెలలు శిక్ష అనుభవించి, అనంతరం బెయిల్‌పై విడుదలయ్యాడు. నిందితుడిపై మొత్తం 24 కేసులు నమోదయ్యాయి. వాటిలో మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో 12 కేసులు, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 3 కేసులు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 9 కేసులు ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నెల రెండో వారంలో అమీన్‌పూర్, బందం కొమ్ము ప్రాంతాల్లో అర్ధరాత్రి సమయంలో తాళం వేసి ఉన్న ఇళ్లలోకి రాడ్ సహాయంతో చొరబడి, బీరువాల తాళాలు పగులగొట్టి డైమండ్ మరియు బంగారు ఆభరణాలను దొంగతనం చేశాడు. అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం మూడు దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. ఈ కేసుల్లో నిందితుడిని 16-05-2026న అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో భాగంగా స్వాధీనం చేసుకున్న సుమారు 45 తులాల బంగారు ఆభరణాలను కోర్టు అనుమతితో శనివారం (23-05-2026) మీడియా సమక్షంలో రామచంద్రపురం ఏసీపీ సిహెచ్. వై. శ్రీనివాస్ కుమార్ బాధితులు వెంకటరమణ భవానీ దంపతులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ ఇన్‌స్పెక్టర్ పి. నరేష్, క్రైమ్ ఇన్‌స్పెక్టర్ జి. సత్యనారాయణ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో రైతుల వినతి పత్రాలు నిరాకరిస్తారా.?

- ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు
- ఆర్డీవో కార్యాలయంలో ఫార్మా రైతుల వినతి
- కోర్టును ధిక్కరిస్తూ భూములు స్వాధీనం చేసుకోవద్దు
- ఫార్మా రైతుల వినతులు తీసుకోవద్దని ఆర్డిఓ ఆర్డర్
- ఇన్వార్డులో అధికారి వెల్లడించారని రైతుల ఆవేదన
- ప్రజా పాలనలో రాజ్యాంగ రక్షణ అంటే ఇదేనా.?

**యాచారం, మే 23 (ప్రజాజ్యోతి):** ప్రజాపాలనలో రైతులు అధికారులకు వినతి సమర్పించే అవకాశాన్ని కూడా అధికారులు హరించి వేస్తున్నారని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు మండిపడ్డారు. నానక్ నగర్ లో ఆర్డిఓ ఆధ్వర్యంలో చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ కోర్టు ధిక్కరణ చర్యల గురించి కలెక్టర్కు ఫిర్యాదు చేస్తూ
అక్రమంగా భూములు స్వాధీనం చేసుకోవద్దని ఆర్డీవో పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం నానక్ నగర్ కు చెందిన రైతులు చల్ల లక్ష్మారెడ్డి, చల్ల రాంరెడ్డి ఆర్డీవో కార్యాలయంలో ఇచ్చిన వినతి పత్రాన్ని అధికారులు తీసుకోకుండా నిరాకరించారని రైతులు పేర్కొన్నారు. ఫార్మాసిటీ రైతులు ఇచ్చిన వినతి పత్రాలు తీసుకోవద్దని ఆర్డీవో ఆర్డర్ వేశారని ఇన్ వార్డు సెక్షన్ అధికారి తెలిపారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వినతి స్వీకరించేది లేదని ఈ విషయాన్ని లిఖితపూర్వకంగా రాసి ఇవ్వాలని కోరితే లికిత పూర్వకంగా



ఇచ్చేది లేదని అధికారి చెప్పారని చెప్పారు. సమస్య ఏదైనా కార్యాలయం ఏదైనా చట్టం ప్రకారం వినతులు స్వీకరించాలని ఉండగా ఆర్డీవో లో మాత్రం అధికారులు ఇందుకు భిన్నంగా వ్యవహరించడం ఏమిటని అసహనం వ్యక్తం చేశారు. వినతులు స్వీకరించడంలో ఈ కొత్త నిబంధనలు ఏమిటని రైతులు ప్రశ్నించారు. ప్రజాపాలనలో రాహుల్ గాంధీ చెప్పిన రాజ్యాంగ రక్షణ అంటే ఇదేనా.? అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తీరు మార్చుకొని వినతులు స్వీకరించాలని లేదంటే రైతులంతా ఏకమై కార్యాలయం వద్ద ఏకంగా ధర్నాకు పూనుకుంటామని హెచ్చరించారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు:

అన్నదాతల అవగాహన కార్యక్రమం నిర్వహించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

**కొడంగల్ మే 23 ప్రజా జ్యోతి న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళిక లో భాగంగా ఏప్రిల్ 27 నుండి మే 23, 2026వరకు నిర్వహిస్తున్న లి"రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"కార్యక్రమంలో భాగంగా కొడంగల్ మండలము లక్ష్మి పల్లి గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో కంది, పత్తి, వరి పంటల సాగులో యూరియా వినియోగం, నేల ఆరోగ్య పరిరక్షణ, పురుగు నివారణ వంటి అంశాలపై వ్యవసాయ కళాశాల -పాలెం నుండి విచ్చేసిన డా॥ శ్రీ జు సత్యనారాయణ , సాయిల్ సైన్స్ శాస్త్రవేత్త, శ్రీ.బి. పరమేశ్ శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు.



**అవగాహన కార్యక్రమంలోని ముఖ్యాంశాలు**

**యూరియా వినియోగం**

కంది, పత్తి, వరి పంటలకు అవసరానికి మించి యూరియా వాడకూడదని, మట్టి పరీక్షల ఆధారంగా మాత్రమే ఎరువులు వాడాలని సూచించారు.

**నేల ఆరోగ్య పరిరక్షణ**

రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ ఎరువులు మరియు పచ్చిరొట్ట ఎరువులు వాడటం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చని వివరించారు.

**పురుగు నివారణ**

పత్తి పంటలో వచ్చే పురుగులు, తెగుళ్ల నివారణకు సమీకృత సస్య రక్షణ పద్ధతులు పాటించాలని సూచించారు.

**పంట మార్పిడి**


పంట మార్పిడి విధానం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడి, తెగుళ్ల తీవ్రత తగ్గుతుందని తెలిపారు.

**నీటి యాజమాన్యం**

డ్రిప్, స్ప్రింక్లర్ వంటి ఆధునిక సాగు నీటి పద్ధతులను అనుసరించి నీటిని ఆదా చేయాలని సూచించారు

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ గారు, మండల వ్యవసాయ అధికారి చీ. శ్రీలత, మరియు లక్ష్మీ పల్లి గ్రామ పెద్దలు , రైతులు పాల్గొన్నారు

# పీఎస్ఓలు, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది విధుల్లో అత్యున్నత ప్రమాణాలు పాటించాలి





**కరీంనగర్ :** కరీంనగర్‌ప్రజాప్రతినిధులు,వీఐపీల భద్రతతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో పీఎస్ఓలు, బాంబ్ డిస్పోజల్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది అత్యంత అప్రమత్తత, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయాలని కరీంనగర్ ఏఆర్ ఏసీపీ ప్రతాప్ ఆదేశించారు. శనివారం కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని తన కార్యాలయంలో ఏఆర్ సిబ్బందితో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రతాప్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రామాణిక విధానాలు ఎస్ ఓ పిఎస్ ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. విభాగాల వారీగా ఆయన సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు: పీఎస్ఓలు వీఐపీల భద్రతనే ప్రథమ కర్తవ్యంగా భావించాలి. ఆయుధాల నిర్వహణ, రూట్ చెకింగ్, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే సామర్థ్యాన్ని పెంపొందించు కోవాలి. వీఐపీల ప్రయాణ ప్రణాళికల గోప్యతను ఖచ్చితంగా పాటించాలి. బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ సాంకేతిక పరిజ్ఞానం, మానసిక దృఢత్వం, సమయస్ఫూర్తితో పనిచేయాలి. ఈ విభాగంలో జరిగే చిన్న పొరపాటైనా తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశం ఉన్నందున అత్యంత జాగ్రత్త వహించాలి. డాగ్ స్క్వాడ్: హ్యాండ్లర్లు తమ శునకాల పట్ల ప్రేమ, ఓపికతో వ్యవహరిస్తూ వాటి ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టాలి. హ్యాండ్లర్ మెదడు కుక్క ముక్కు, సమన్వయంతోనే ఆపరేషన్లు విజయవంతమవుతాయి. వృత్తి నైపుణ్యం, క్రమశిక్షణే విజయానికి మూలమని, ప్రజల భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఏసీపీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రిజర్వు ఇన్స్పెక్టర్ అడ్మిన్ రజినీకాంత్, ఆర్ఎస్సైలు నీలవేణి రాజు, కార్తీక్ మరియు ఇతర పోలీస్ సిబంది పాల్గొన్నారు.

## మోడీ నాయకత్వానికి ఆకర్షితులై బిజెపిలోకి భారీగా చేరికలు

-మొదటిపేజీ తరువాయి

ఆ దేశాల నుండి మనకు పెట్రోల్ గ్యాస్ ఎరువులు దిగుమతి అవుతాయని ఇరుదేశాల యుద్ధం వలన సరఫరా లోపంతో ఆలస్యం అవుతుందన్నారు. అన్ని దేశాలు 80 శాతం ధరలు పెంచితే, మనదేశంలో కేవలం మూడు శాతమే పెరిగాయన్నారు. ప్రజలపై భారం పడకుండా కేవలం పెట్రోల్ డీజిల్ పై మూడు రూపాయలు మాత్రమే పెంచారన్నారు. అనంతరం మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాషాయం జెండా ఎగిరే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. యువత బిజెపి వైపు చూస్తుందని నేడు బిజెపి పార్టీలోకి భారీ సంఖ్యలో యువత చేరడం అందుకు నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ 53,56 డివిజన్ ల బిజెపి అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్రావుకు శాలువాతో ఘనంగా సత్కరించి పూల మొక్కను బహుమతిగా అందజేశారు. తమ డివిజన్లలో బిజెపి పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఎలిమినేటి నరసింహారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ బిజెపి ఉపాధ్యక్షుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్,బోసు పల్లి ప్రతాప్, బిజెపి రాష్ట్ర నాయకులు రమేష్,కొత్త రామ్ రెడ్డి కందాల బల్దేవ్ రెడ్డి బిజెపి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మృణాల్, పూజా హెగ్డేలతో వరుణ్ ధావన్ రొమాన్స్.. 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' ట్రైలర్ విడుదల




బాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ ధావన్, స్టార్ హీరోయిన్లు మృణాల్ ఠాకూర్, పూజా హెగ్డే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా హిందీ చిత్రం 'హై జవానీ తో ఇష్క్ హోనా హై'. ప్రముఖ సీనియర్ దర్శకుడు, వరుణ్ ధావన్ తండ్రి డేవిడ్ ధావన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ కామెడీ ఎంటర్‌టైనర్ ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఈ చిత్ర ట్రైలర్ ఆసక్తికరమైన కోర్టు సీన్‌తో మొదలవుతుంది. వరుణ్ ధావన్, మృణాల్ ఠాకూర్ భార్యాభర్తలుగా నటిస్తుండగా, వరుణ్‌కు పిల్లలు కావాలని, కానీ మృణాల్ దానికి సిద్ధంగా లేకపోవడంతో వారు విడాకుల కోసం కోర్టు మెట్లెక్కుతారు. ఆ తర్వాత విదేశాలకు వెళ్లిన వరుణ్ ధావన్, అక్కడ పూజా హెగ్డేను కలుసుకుని ప్రేమలో పడతాడు. అయితే ఊహించని విధంగా అటు మృణాల్ ఠాకూర్, ఇటు పూజా హెగ్డే ఇద్దరూ ఒకేసారి ప్రెగ్నెంట్ కావడంతో కథలో పెద్ద ట్విస్ట్ వస్తుంది. ఇలా ఇద్దరు మహిళల మధ్య ఇరుక్కుపోయిన వరుణ్ ధావన్, ఆ నిజం బయటపడకుండా మేనేజ్ చేస్తూ ఎలాంటి అబద్ధాలు ఆడాడు, ఎలాంటి గందరగోళ పరిస్థితులను ఎదుర్కొన్నాడు అనేది ఈ సినిమా కథాంశం. ఇక ట్రైలర్‌తోనే మొత్తం కథను చెప్పేశాడు దర్శకుడు. వరుణ్, మృణాల్, పూజాలతో పాటు మనీష్ పాల్, చంకీ పాండే, జిమ్మీ షెర్గిల్, మౌని రాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ నిర్మాత రమేష్ తౌరానీ నిర్మించిన ఈ చిత్రం జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.


# 'విక్రమ్' సినిమాతో మొదలైన ప్రయాణం..

## 40 ఏళ్ల మైలురాయిని దాటిన 'కింగ్'!

తెలుగు సినీ దిగ్గజం అక్కినేని నాగార్జున సినీ ప్రస్థానానికి నేటితో సరిగ్గా నలభై ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన సోషల్ మీడియా వేదికగా భావోద్వేగభరితమైన పోస్ట్ షేర్ చేశారు. తన జీవితంలో మే 23వ తేదీ ఎప్పటికీ మర్చిపోలేని అత్యంత ప్రత్యేకమైన రోజు అని ఆయన పేర్కొన్నారు. సరిగ్గా 40 ఏళ్ల క్రితం, అంటే 1986 మే 23న నాగార్జున హీరోగా పరిచయమైన తొలి చిత్రం 'విక్రమ్' విడుదలైంది. బాలీవుడ్ సూపర్ హిట్ 'హీరో' చిత్రానికి రీమేక్‌గా దర్శకుడు మధుసూధనరావు తెరకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించి, నాగార్జునకు భారీగా అభిమానులను సంపాదించి పెట్టింది. నాటి నుంచి నేటి వరకు ప్రేక్షకులు, అభిమానులు చూపిస్తున్న అపారమైన ప్రేమాభిమానాలే తనను ఇండస్ట్రీలో ఇంతకాలం నడిపించాయని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేవలం తొలి చిత్రమే కాకుండా, తన కుటుంబానికి ఎంతో ప్రతిష్టాత్మకమైన 'మనం' సినిమా కూడా ఇదే రోజున విడుదల కావడం విశేషమని నాగార్జున గుర్తుచేసుకున్నారు. తన తండ్రి, దివంగత నటసమ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు గారి చివరి చిత్రమైన 'మనం' 2014 మే 23న విడుదలైంది. ఒకే స్క్రీన్‌పై నాన్నతో కలిసి, అలాగే తన కుమారులు నాగచైతన్య, అఖిల్‌లతో కలిసి నటించే అరుదైన అదృష్టం ఈ సినిమాతోనే దక్కిందని ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. భవిష్యత్తులో కూడా మరిన్ని మే 23లను అభిమానుల మధ్య ఇలాగే ఘనంగా జరుపుకోవాలని ఆశిస్తున్నట్లు కింగ్ నాగార్జున ఆకాంక్షించారు. ఈ మైలురాయిని దాటిన నాగార్జున ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన 100వ సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. తమిళ దర్శకుడు రా.కార్తీక్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి 'కింగ్ 100' అనే వర్కింగ్ టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. ఈ సినిమాలో నాగార్జున పలు విభిన్నమైన గెటప్పులలో కనిపించబోతున్నట్లు సమాచారం. గతంలో నాగార్జున కెరీర్‌లో ట్రెండ్ సెట్టర్స్‌గా నిలిచిన 'శివ', 'రక్షకుడు', మరియు 'కూలీ' చిత్రంలోని స్టైలిష్ సైమన్ వంటి పాత్రలను గుర్తుకు తెచ్చేలా ఈ 100వ సినిమా సరికొత్త హంగులతో ఉండబోతోందని దర్శకుడు ఇటీవల వెల్లడించారు. నాలుగు దశాబ్దాలుగా వెండితెరపై అలరిస్తూ, సరికొత్త ప్రయోగాలతో దూసుకుపోతున్న కింగ్ నాగార్జునకు సినీ ప్రముఖులు, అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు.



# మ్యాడ్ ఫర్ ఈచ్ అదర్'గా వాసంతి జంట.. తట్టుకోలేకపోయిన నటరాజ్ మాస్టర్!




పక్కవారి జీవితంలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలని చాలా మందికి ఆశ.. అందులోనూ సెలబ్రిటీలు రియల్ లైఫ్‌లో ఎలా ఉంటారో చూడాలని చాలామంది తహతహలాడుతుంటారు. వారందరి కోసమే ఎప్పటికప్పుడు కొత్త కొత్త రియాలిటీ షోలు పుట్టుకొస్తున్నాయి. అలా ఎక్కువమందికి దగ్గరైన షో బిగ్‌బాస్. ఈసారి కొత్తగా 'మ్యాడ్ ఫర్ ఈచ్ అదర్' అనే షో తీసుకొచ్చారు. ఇది మాటీవీతో పాటు హాట్‌స్టార్‌లోనూ ప్రసారమైంది.

**10 వారాల రియాలిటీ షో**

శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ షోలో అనిల్ రావిపూడి, రాధ, లయ జడ్జిలుగా వ్యవహరించారు. సీరియల్స్, బిగ్‌బాస్ ద్వారా ఫేమస్ అయిన సెలబ్రిటీలను కంటెస్టెంట్లుగా ఎంచుకున్నారు. అలా 10 సెలబ్రిటీ జంటలను 10 వారాలపాటు ఒక మాన్షన్‌లో ఉంచారు. వారే మహేశ్- సాండ్రా, జాను- భాను, వాసంతి కృష్ణన్- పవన్ కల్యాణ్, నటరాజ్ మాస్టర్- నీతూ, నూకరాజు- ఆసియా, సంధ్య- బ్రిట్టో, హరిత- హరీశ్, ప్రియాంక జైన్- శివకుమార్, అంజలి - పవన్, సోనియా- సిద్ధు.

**విజేతగా వాసంతి జోడీ**

మధ్యలో అభిమానిక- ఆమిర్ దంపతులు వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చారు. ఈ జంటల మధ్య ప్రేమ, నమ్మకం, సహనాన్ని పరీక్షించారు. ఎన్నో గేమ్స్ ఆడించారు. వాటన్నింటినీ దాటుకుని అందరికంటే బలమైన జంటగా నిలిచారు వాసంతి కృష్ణన్- పవన్ కల్యాణ్. ఈ జోడీ మ్యాడ్ ఫర్ ఈచ్ అదర్ ట్రోఫీ గెలవడంతో పాటు రూ.15 లక్షల ప్రైజ్‌మనీ అందుకుంది. రెండో స్థానంలో నూకరాజు, మూడో స్థానంలో మహేశ్, ఐదో స్థానంలో జాను దంపతులు నిలిచారు. మొదటి నుంచి గెలుపు నాదే అని ఫిక్సయిన నటరాజ్ మాస్టర్ నాలుగో స్థానానికి పరిమితమవడంతో హర్టయి ఫినాలే నుంచి వెళ్లిపోయాడు.

# బికినీ ఫొటోలపై 'డ్రాగన్' హీరోయిన్ ఆగ్రహం



కన్నడ హీరోయిన్ రుక్మిణి వసంత్ పేరు చెప్పగానే సంప్రదాయ పాత్రలే గుర్తొస్తాయి. అలాంటిది ఈమె స్విమ్మింగ్ పూల్‌లో బికినీ ధరించి ఫొటోషూట్ చేసిందని చెప్పి ఓ వీడియోతో పాటు కొన్ని ఫొటోలు వైరల్ అయ్యాయి. నిజంగానే రుక్మిణి ఇలా చేసిందా అని అంతా అనుకున్నారు. ఇప్పుడు సదరు బికినీ పిక్స్‌పై ?స్వయంగా రుక్మిణినే క్లారిటీ ఇచ్చింది. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. 'ఏఐ సాయంతో సృష్టించిన నా ఫొటోలు ఆన్‌లైన్‌లో వైరల్ కావడం నేను, నా టీమ్ గుర్తించాం. అవన్నీ ఫేక్. ఏఐతో తయారు చేశారని క్లారిటీ ఇస్తున్నాను. ఇలాంటివి క్రియేట్ చేయడం నిజంగా బాధ్యతారాహిత్యమే. అలానే మా వ్యక్తిగత గోప్యతని ఉల్లంఘించడమే అవుతుంది. దీన్ని నేను తీవ్రంగా పరిగణిస్తున్నాను. ఫొటోలని సృష్టించిన వాళ్లతో పాటు, సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న వారిపై సైబర్ క్రైమ్ ద్వారా చర్యలు మొదలుపెట్టాం. ఇలాంటి వాటిని పోస్ట్ చేయడం, షేర్ చేయడం లాంటివి మానుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను' అని రుక్మిణి చెప్పుకొచ్చింది. రీసెంట్ టైంలో ఇలా జరగడం మరీ ఎక్కువైపోయింది. గతంలో పలువురు ఫొటోగ్రాఫర్లు.. వెనక వైపు నుంచి, అసభ్యకర యాంగిల్స్‌లో ఫొటోలు తీస్తున్నారని రుక్మిణితో పాటు పలువురు కన్నడ హీరోయిన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడిలా జరిగింది. యాంకర్ అనసూయకి కూడా ఇలానే జరగడంతో కేసు పెట్టింది. రుక్మిణి సినిమాల విషయానికొస్తే.. కన్నడలో చేసిన 'సప్త సాగర ఎల్లో దాచే' రెండు భాగాలతో పాటు 'కాంతార' సీక్వెల్ ఈమెకు మంచి గుర్తింపు తీసుకొచ్చాయి. ప్రస్తుతం ఎన్టీఆర్‌తో 'డ్రాగన్'లో నటిస్తోంది. వచ్చే ఏడాది జూన్ 11న ఈ మూవీ థియేటర్లలో రిలీజ్ కానుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com